నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 23 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

సిద్దిపేటకు ప్యాసింజర్ రైలు నడుపాలి

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేటకు ప్యాసింజర్ రైలు నడుపాలని రైల్వే బోర్డు చైర్మన్ మరియు సీఈఓ జయ వర్మ సిన్హాను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు. శుక్రవారం న్యూఢిల్లీలో భారతీయ రైల్వే మంత్రిత్వశాఖ కు చెందిన రైల్వే బోర్డు చైర్మెన్, సిఇఓ జయ వర్మ సిన్హాను కలిసి సిద్దిపేట ప్రజల చిరకాల కోరిక, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, రాష్ట్ర మంత్రి హరీశ్‌రావుల కృషి ఫలితంగా సిద్దిపేట వరకు రైల్వేలైన్ నిర్మాణం పూర్తయిందని, ప్రజాల రవాణా సౌకర్యార్థం ప్రజల రవాణా రైలును నడిపించాలని ఆమెను కోరినట్లు ఎంపీ తెలిపారు.

మేము ప్రభుత్వ పథకాలకు అర్హులం కాదా?

పాలమాకులలో ఫ్లెక్సీ సంచలనం

వినూత్న రీతిలో నిరసన తెలిపిన నిరుపేదలు

నవతెలంగాణ-నంగునూరు



'తాము నిరుపేదలమని.. మేము ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలకు అర్హులం కాదా' అని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో శుక్రవారం సంచలనం అయింది. పాలమాకుల గ్రామానికి చెందిన ఎం.డి. రఫీక్, శనిగరం కనకయ్య, నాగిరెడ్డి, రాజిరెడ్డిల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీ హుస్నాబాద్-సిద్దిపేట రోడ్డుపై పాలమాకుల గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫ్లెక్సీలో మైనార్టీ లోన్, డబల్ బెడ్ రూమ్, బీసీలోన్, గృహలక్ష్మి వంటి పథకాలకు తాము అర్హులం కాదా, మాకు ఎందుకు ఇవ్వరు హరీశ్‌రావు అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుపై పెట్టిన ఫ్లెక్సీలు చూస్తూ అటుగా వెళ్లే ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఖేడ్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్ర మున్సిపల్ అండ్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్మించిన మసీదు, దేవాలయ నమూనా జ్ఞాపికను అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ నాయకులు మోహిద్ ఖాన్ ఉన్నారు.



నేరస్తులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ-జహీరాబాద్

నేరాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా.. కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ వి.రఘు అన్నారు. జహీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ దొంగతనాల్లో నిందితులుగా ఉన్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లు సమీర్, సోహెల్ షహబాజులు, జమీర్ లు కలసి పట్టణంలోని నూతనంగా ఇల్లు నిర్మిస్తున్న వాటి వద్ద నుండి సెంట్రింగ్ బాక్సులు, ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసేవారు. వాటిని విక్రయించుకొని జల్సాలు చేయడానికి అలవాటు పడ్డారు. పట్టణంలోని గుల్షన్ నగర్ కు చెందిన సోహెల్ ఇంటి వద్ద సెంట్రింగ్ కాంట్రాక్టర్ డబ్బాలను పెట్టిన స్టోర్ రూమ్ తలుపులు పగలగొట్టి అందులో ఉన్న సెంట్రింగ్ డబ్బాలను దొంగిలించుకుపోయారని ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం పట్టణంలోని చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా.. టీఎస్ 15 యుఎఫ్ 32 85 నెంబర్ గల ఆటోలో యువకులు అనుమానాస్పదంగా వెళ్లడం గమనించి.. అదుపులోకి తీసుకుని విచారించారు. వారు జహీరాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సెంట్రింగ్ బాక్సులను దొంగతనం చేసి వాటిని హైదరాబాద్లో విక్రయించినట్లు ఒప్పుకున్నారు. సెంట్రింగ్ బాక్సులను విక్రయించి సంపాదించిన రూ.4 లక్షలు, దొంగతనం చేసిన రెండు ద్విచక్ర వాహనాలను సీజ్‌చేసి నలుగురునీ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన జహీరాబాద్ ఎస్సై శ్రీకాంత్, సిఐ బి.రాజులను డిఎస్పి అభినందించారు. సీసీ కెమెరాల ఆధారంగానే కేసులను ఛేదించడం జరిగిందని ప్రతి ఒక్కరూ తమకు అనుకూలమైన చోట కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జహీరాబాద్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.



బహుజనులంతా దొరల గడీని వీడాలి

నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ రాష్ట్రంలోని బహుజనులంతా దొరల గడీలు వీడి బీఎస్పీలో చేరాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన శక్తి ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య హాజరై ప్రసంగించారు. కవులు, కళాకారులు తెలంగాణ ఉద్యమంలో తమ గొంతు వినిపించారని, వారంతా ఇప్పుడు దొరల పంచాన్న చేరారన్నారు. బంగారు తెలంగాణ కోసం వారంతా.. దొరలను వీడి తెలంగాణ గొంతుకై ఉద్భవించాలన్నారు. రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని సాధించుకోవడానికి బహుజన కులాలని ఐక్యం కావాలన్నారు. రాష్ట్రంలోని ఖరీదైన భూములన్నింటిని అమ్ముకొని సొమ్ము చేసుకున్న కేసీఆర్‌ను దళిత ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. దళిత భూములను అభివృద్ధి పేరుతో లాక్కుంటున్న మౌనంగా ఉండి పోతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ సభలకు ప్రజలను ఆకర్షించేందుకు మద్యంతో పాటు గంజాయిని కూడా పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. రాబోవు రోజుల్లో అందోలు గడ్డపై నిలిజెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడలో డొక్కు హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేశారన్నారు. బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నటరాజ్, అందోల్ నియోజకవర్గం ఇంచార్జ్ ముప్పారం ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, ప్రేమ్ కుమార్, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.



'భగీరథ' కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

మిషన్ భగీరథ కార్మికుల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, వారికి కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డిలోని మిషన్ భగీరథ ఎస్ఈ ఆఫీసు ఎదుట రెండ్రోజులపాటు చేపట్టదలచిన నిరాహార దీక్షలను శుక్రవారం ప్రారంభించి.. జి.సాయిలు మాట్లాడారు. గత 13 ఏండ్ల నుంచి రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేస్తు ప్రజలకు నీటి సరఫరా చేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వకపోవడం సరికాదన్నారు. దేశానికి ఆదర్శంగా ఉన్నామని చెబుతున్న సీఎం కేసీఆర్‌కు.. కాంట్రాక్ట్ కార్మికుడికి కనీస వేతనం ఇవ్వాలనే జ్ఞానం లేదా అని ప్రశ్నించారు. జిల్లాలో ఉన్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం ఎక్కువ వేతనాలు ఇస్తుంటే.. కాంట్రాక్టర్లు మాత్రం అతి తక్కువ వేతనంతో కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. వెంటనే కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని చట్టపరమైన ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పంప్ హౌస్ కార్మికులతో ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆరు నెలల నుండి వేతనాలు చెల్లించకుంటే కార్మికులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, రాములు, కృష్ణ, ప్రభాకర్, శ్రీనివాస్, రాములు, మాణిక్యం, శేఖర్, వెంకటేశం, శంకర్, వీరేశం, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిని నేనే..



కేసీఆర్, హరీశ్‌రావు ఆశీస్సులు నాకే

- బీఆర్ఎస్ గెలుపు కోసం కష్టపడి పనిచేద్దాం
- నాకు మద్దతుగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- డీసీసీబీ వైస్ చైర్మెన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పట్నం మాణిక్యం
- 60వ జన్మదినం సందర్భంగా అంబులెన్స్..
- కుట్టు మిషన్లు, వికలాంగులకు బైక్‌ల పంపిణీ
- భారీ ఊరేగింపు... మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా తానే పోటీ చేస్తున్నానని, సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల ఆశిస్సులు తనకే ఉంటాయని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పట్నం మాణిక్యం అన్నారు. తన 60వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలో భారీ ఊరేగింపు, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. పట్నం మాణిక్యం జన్మదిన వేడుకల గురించి ఏదో చర్చ జరుగు తుందని, ప్రజలకు క్లారిటీ ఇవ్వాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న తాను వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా సంగారెడ్డి నుంచి పోటీ చేస్తున్నానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు అశీస్సులతో బీఆర్ఎస్ అభ్యర్థిగా తానే పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఎప్పటి నుంచి ప్రజల్లో ఉంటూ సేవ చేస్తున్నా నన్నారు. డబ్బులు పంచి రాజకీయం చేసే వాణ్ని కాదని, ప్రేమలతో ప్రజల మధ్య ఉంటూ రాజకీయంగా సేవ చేస్తు న్నానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో క్రమశిక్షణ కల్గిన నాయ కుడిగా పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్నానన్నారు. పార్టీ గుర్తిం చి ఉమ్మడి మెదక్ జిల్లా సహకార బ్యాంకు వైస్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్‌గా ప్రజల పక్షాన పనిచేస్తున్నానన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో అన్ని మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు నాకు మద్దతిస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులైన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులంతా నా వెంట నిలుస్తున్నందుకు వారందరికీ కృతజ్ఞత తెలిపారు. పార్టీ కోసం ప్రజల కోసం పనిచేస్తున్న నాకు ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అన్ని విధాలా అర్హతల ఉందని బావిస్తున్నానన్నారు. ప్రజల అశిస్సులతో మరింత సేవ చేసేందుకు కష్టపడి పనిచేస్తానన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో ఉన్న ప్రజలు, విజ్ఞులు, విద్యా వంతులు,



మేధావులు, యువత, మహిళలు ఆలోచించి నాకు మద్దతు తెలపాలని కోరారు. నేను 2004లోనే ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం వచ్చింది. కానీ..! 2016లో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఆశిస్సులతో బీఆర్ఎస్‌లో చేరి పనిచేసిన ందుకు గుర్తించి నాకు డీసీసీబీ వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించారు. పార్టీలో చేరినప్పటి నుంచి పార్టీ కోసం కష్టపడి చేస్తున్నాను. నా జన్మదినం సందర్భంగా ప్రజలకు ఒక విష యాన్ని స్పష్టం చేయాలని అనుకుంటున్నాను. అదేమిటంటే నెల రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానుందన్నారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా తానే పోటీ చేయబోతున్నాననే విషయాన్ని ప్రకటించారు. ప్రజలు ఇదే విధంగా నాకు మద్దతుగా నిలిచి వచ్చే ఎన్నికల్లో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ యువ నాయకుడు పట్నం రవితేజ మాట్లాడుతూ పట్నం మాణిక్యం దగ్గర ప్రేమ ఉందన్నారు. డబ్బులతో రాజకీయాలు చేయడంలేదని, ఎప్పటి నుంచి ప్రజలకు అనేక రూపాల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నా మన్నారు. ప్రజలకు మరింత సేవ చేసేందు కోసమే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నామన్నారు. ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.



భారీ ఊరేగింపు... మద్దతు పలికిన పలువురు బీఆర్ఎస్ నాయకులు

పట్నం మాణిక్యం తన జన్మదినం సందర్భంగా పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. గణేష్‌గడ్డ దేవాలంలో పూజలు చేశారు. జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు ఆయన్ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, కార్పొరేషన్ చైర్మన్ తన్వీర్, జెడ్పీటీసీ మనోహర్‌గౌడ్, సీడీపీ చైర్మన్ బుచ్చిరెడ్డి, కొండాపూర్ ఎంపీపీ మనోహర్‌రెడ్డి, బీరయ్య యాదవ్, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి మద్దతు పలికారు. ఐబీ సెంటర్ నుంచి వేలాది మంది కార్యకర్తలు, అభిమానులతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అంగు ఆర్భాటంతో ఊరేగింపుగా గోకుల్ పంక్షన్ హాల్ వద్దకు సాగారు. అనంతరం గోకుల్ పంక్షన్ హాల్‌లో తన జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి కొత్త అంబులెన్స్‌ను అందజేశారు. అదే విధగా వందల మందికి మహిళలకు కుట్టు మిషన్లు, పలువురు వికలాంగులకు స్కూటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత రవితేజ, బీరయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పట్టుబిగిస్తున్న పట్నం మాణిక్యం

వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న పట్నం మాణిక్యం పట్టు బిగిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి టికెట్ ఇవ్వాలని కోరారు. అధిష్టానం మాత్రం మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను ప్రకటించింది. దీంతో ఇతర ఆశావాహులంతా పార్టీలో సైలెంట్ అయ్యారు. పులిమామిడి రాజు పార్టీని వీడిపోయారు. పట్నం మాణిక్యం మాత్రం పార్టీలోనే ఉంటూ వివిద రూపాల్లో కార్యక్రమాలు చేస్తున్నారు. నియోజకవర్గమంతటా పర్యటిస్తు పార్టీ పరంగా పట్నం మాణిక్యం ఫౌండేషన్ పరంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా భారీ జన సమీకరణ చేశారు. కార్యక్రమానికి వెళ్లకూడదని చింత ప్రభాకర్ అనుచరులు చెప్పినప్పటికీ మాణిక్యం పక్షాన నిలిచేందుకు జనం రావడంతో ఆయన మరింత జోష్‌తో ముందుకెళ్లాలని చూస్తున్నారు. పార్టీ నుంచి బీఆర్ఎస్ టికెట్ తనకే వస్తుందని, బీఆర్ఎస్ అభ్యర్థిగా తానే పోటీ చేయబోతున్నట్లు ప్రకటించుకున్నారు. అంటే చింత ప్రభాకర్‌కు కాదని తనకు టికెట్ వస్తుందంటూ బహిరంగంగా చెప్పడమంటే అధిష్టానం నుంచి ఏమైనా భరోసా వచ్చిందా..? అనే చర్చ జరుగుతుంది.

రుణమాఫీ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

రైతులకు రుణమాఫీ, కొత్త రుణాల పంపిణీ ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారులతో రైతుల రుణమాఫీ ప్రక్రియ, కొత్త రుణాల పంపిణీ గురించి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా ఏపీజీవీబీలో 8000 మంది రైతులకు గాను రూ. 60కోట్లు, ఎస్బీఐలో 6000 మంది రైతులకు గాను రూ.35కోట్లు, యుబీఐలో 4000 రైతులకు గాను రూ.20కోట్లు, ఇతరత్రా బ్యాంకులలో సుమారు 4000 అకౌంట్లకు గాను రూ.50కోట్ల పెండింగ్ రైతు రుణమాఫీ నగదను వేగంగా రైతులకు అందజేయాలన్నారు. డీబీటీ పెల్యూర్ 256 పెండింగ్‌లో ఉన్న అకౌంట్లకు రైతు రుణమాఫీ ఫోర్టల్‌లో ఎస్బీఐ, ఎపిజివిబి బ్యాంకుల్లో అప్లోడ్ చేయాలని అదేశించారు. వివిధ బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న రుణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు ఏడీఏ, ఏఓలు బ్యాంకర్ల దగ్గర నుంచి వివిధ గ్రామాల్లో పెండింగ్ జాబితాను తీసుకోవాలన్నారు. బ్యాంకు మేనేజర్లు, ఆర్ఎంలు పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని వేగంగా తనకు అందించాలన్నారు. సమావేశాలకు బ్యాంకర్ల ఆర్ఎంలు కచ్చితంగా హాజరుకావాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కొత్త రుణాలు అందుకునేందుకు అర్హత కలిగిన రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు వెళ్లి రుణాలకు సంబంధిత విషయాల గుర్చి తెలపాలన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులందరితో రైతు వేదికల్లో



సమావేశాలు నిర్వహించి క్రాప్‌లోన్లు తీసుకునేలా రైతులను ప్రేరణ కల్పించాలన్నారు. ఎస్బీఐ, యూబీఐ,ఏపీజీవీబీ మరియు కోఆపరేటివ్ బ్యాంకు రోజుకు 100చొప్పున రుణాలను అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ.. వీధి వ్యాపార రుణాలను మున్సిపాల్టీ పరిధిలో 3500 మందికి వారం రోజుల లోపల మెప్మా అధికారుల సహాయంతో బ్యాంకు మెనెజర్ లు అందించాలని అదేశించారు. సెర్ప్‌లో 136 ఎంసిబిలకు గాను 11కోట్లు మరియు మెప్మా పరిధిలో గల 75ఎంసిబిలకుగాను రూ.7కోట్లు బ్యాంకు లింకెజిలో వారంలోపు పూర్తి చేయాలన్నారు. ఆహార ఉత్పత్తి పీఎంఎఫ్ఎంఈ పరిధిలో గల 94యూనిట్లు వేగంగా పూర్తి చేయాలన్నారు. ట్రెకర్ లోన్ పెండింగ్లో ఉన్న 20 రుణాలు, 131 ఎస్సీ కార్పొరేషన్ రుణాలను క్యాంపులు పెట్టి వారంలోపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యజిత్, డిఆర్డిఏ పీడీ జయదేవ్ ఆర్యా, ఎస్బిఐ ఆర్ఎం అరుణ్ జ్యోతి, యుబిఐ డిఆర్ఎం రాఘవ రిజనల్ అధికారులు, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆటాపాటలతో గద్దర్‌కు నివాళ్లు..

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో కళాకారుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఈ సంతాప సభకు ప్రొఫెసర్ కోదండరాం, గద్దర్ కూతురు వెన్నెల, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సువాసిని రెడ్డి, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, తదితరులు హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం గద్దర్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి యువత

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ మండలం బంజేరుపల్లి గ్రామానికి చెందిన 15మంది బీజేపీ పార్టీ యువకులు శుక్రవారం క్యాంప్ కార్యాల యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్టు యువకులు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దినదినా అభివృద్ధి చెందిందని, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారన్నారు. అనంతరం హుస్నాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 7 మంది లబ్దిదారులకు రూ.2 లక్షల 28 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంగ వెంకటరామిరెడ్డి, ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

- వాస్తవికతను ప్రతిబింబించండి
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో జర్నలిస్టులది కీలకపాత్ర
- జర్నలిస్టుల సంక్షేమానికి ఎమ్మెల్యే కృషి అభినందనీయం
- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ
- నియోజకవర్గ పరిధిలోని 100 జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తూ, తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎల్లప్పుడు పెద్దపీట వేస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో.. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న 100 మంది జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డితో కలిసి ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. వారితోపాటు కాజిపల్లి గ్రామానికి చెందిన 30 మంది రోడ్డు నిర్వాసిత బాధితులకు పట్టాలను అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సోషల్ మీడియా మూలంగా మీడియా వార్త కథనాల విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవికతను ప్రతిబింబించేలా కథనాలు ఉండాలని కోరారు. ప్రభుత్వాలు చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో లోటుపాట్లు ఉంటే వార్తల ద్వారా తెలియ చేయాల్సిన గురుతర బాధ్యత మీడియాపై ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా 100 కోట్ల రూపాయలతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 68 ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు.



మొదటి విడతగా ప్రభుత్వ గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, రెండో విడతలో అర్హులై ఉండి అక్రిడేషన్ కార్డు లేని జర్నలిస్టులకు సైతం ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూంలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటున్నామని.. గతేడాది రూ.60లక్షల సొంత నిధులతో 100 మంది జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ చేయించినట్టు గుర్తు చేశారు.. భవిష్యత్తులోనూ అండగా ఉంటామన్నారు.

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కృషి అభినందనీయం : ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ

పటాన్‌చెరు నియోజకవర్గంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎమ్మెల్యే కృషి అభినందనీయమని ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ ప్రశంసించారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా 60 లక్షల రూపాయలతో జర్నలిస్టుల కోసం ఆరోగ్య బీమా చేయించడం చారిత్రాత్మకమని అన్నారు. దీంతోపాటు సొంతింటి కలను సాకారం చేసేలా ఒకేసారి వందమంది జర్నలిస్టులకు అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఇంటి స్థలాలు కేటాయించడం వ్యక్తిగతంగా తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ జర్నలిస్టు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అనంతరం మండలాల వారిగా పూర్తి పారదర్శకతతో డ్రా పద్ధతి ద్వారా ప్లాట్లను కేటాయించారు. అనంతరం ఇళ్ల స్థలాల పట్టా లను పంపిణీ చేశారు. పట్టాలను మహిళలకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, జెడ్పీటీసీలు సుధాకర్ రెడ్డి, సుప్రజా వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, దేవానందం, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్లు తుమ్మల పాండురంగారెడ్డి, లలిత సోమిరెడ్డి, రోజా బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యను పరిష్కరించాలి..



నవతెలంగాణ-మెదక్

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు అన్నారు. శుక్రవారం మెదక్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు 12 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. జిల్లాలో తప్పుడు ప్రచారం చేయడంలో అధికారులు అత్యుత్సాహం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. తోటి మహిళ ఉద్యోగులని చూడకుండా వేధింపులకు గురిచేయడం సిగ్గుచేటన్నారు. జిల్లాలు అంగన్వాడీ సెంటర్ల తాళాలు అధికారులే దొంగల్లాగా పగలకొట్టారని మండి పడ్డారు. సెంటర్ల తాళాలు పగలకొట్టడం ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని, అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికలలో బుద్ధిచెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, బాలమని, అంగన్వాడీలు రాజ్యలక్ష్మి, లత, రాణి, మంజుల, జాబీన, శ్యామల, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడి నిరసన

నవతెలంగాణ-నర్సాపూర్

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సమ్మె స్థలం వద్ద అంగన్వాడి టీచర్లు, ఆయాలు శుక్రవారం బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ ంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.



హెూప్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రేపు 'ఆరోగ్య అవగాహన'

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవం, అక్టోబర్ 29న ప్రపంచ స్ట్రోక్ దినోత్సవాలను పురస్కరించుకుని హెూప్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈనెల 24న ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డా.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిలా వ్యాప్తంగా 1500 గ్రామాల్లో 3 వాహనాల్లో ప్రయాణించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. జోగిపేట్‌లోని అంబేద్కర్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజు శ్రీ రెడ్డి, జోగిపేట ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ హాజరవుతారని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

పటాన్‌చెరు టికెట్ నీలం మధుకి కేటాయించాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలం మధుకు అవకాశం కల్పించాలని మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల కేంద్రంలో ముదిరాజ్ ఆత్మ గౌరవ రిలే నిరాహార దీక్షను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ముదిరాజులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 60 లక్షల ముదిరాజులు ఉన్నప్పటికీ ఒక్క ముదిరాజ్‌కు కూడా ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. ఇకపై బీఆర్ఎస్ అభ్యర్థులకు ముచ్చెమటలు హెచ్చరించారు. ముదిరాజ్ సామాజిక వర్గంపై చిన్నచూపు తగదని వెంటనే సమాలోచనచేసి పటాన్చెరువు ఎమ్మెల్యే అభ్యర్థిగా చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్‌ే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్ యువసేన మండల సభ్యులు, వివిధ గ్రామాల ముదిరాజ్ సామాజిక వర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాకు భారీగా తరలి వెళ్లిన గౌడన్నలు



నవతెలంగాణ-సంగారెడ్డి

హామీలను అమలు చేయాలని కోరుతూ హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహాధర్నాకు సంగారెడ్డి జిల్లా నుంచి భారీగా తరలి వెళ్లారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి సొంత వాహనాలు ఏర్పాటు చేసుకుని ధర్నాకు బయల్దేరి వెళ్లారని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ తెలిపారు. తరలి వెళ్లిన వారిలో సంగారెడ్డి మండలాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజన్న గౌడ్, పటాన్చెరువు మండల గౌరవ అధ్యక్షులు ధనరాజ్ గౌడ్, అందోల్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, మునిపల్లి మండల అధ్యక్షులు నాగరాజుగౌడ్, నాయకులు సంతోష్ గౌడ్, వీరేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గణపతిరావు పార్థివదేహానికి నివాళ్లర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల మాజీ ఎంపీపీ పాండురంగరావు పాటిల్ సోదరుడు గణపతిరావు పాటిల్ మృతి చెందాడు. విషయం తెల్సుకున్న జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు రాజోల గ్రామంలోని మృతుని ఇంటికి వెళ్లి.. పార్థీవదేహానికి నివాళలర్పించారు. గణపతిరావు మృతి బాధాకరమన్నారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, సీనియర్ నాయకులు బసవరాజ్ పాటిల్, తుక్కారెడ్డి, రాజు పటేల్, అప్పారావు పాటిల్, రవికుమార్, సర్పంచులు చంద్రప్ప, దేవదాస్, మాజీ సర్పంచులు శ్రీనివాస్,యోహాన్,హనీఫ్, సంగమేశ్, శివకుమార్ తదితరులున్నారు.



జోగిపేట పట్టణాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలి

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మున్సిపల్ పట్టణాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలని అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య సూచించారు. అందోల్ ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో స్వచ్ఛ భారత్ దివస్ స్వచ్ఛత హైసేవ : 2023 ఇండియన్ స్వచ్ఛత లీగ్, సఫాయి మిత్ర సురక్ష షివర్ సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 02 వరకు జరగనున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అందోల్, జోగిపేట పట్టణాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలి అనే ఉద్దేశంతో ప్లాస్టిక్ వ్యర్థలను తగ్గించాల న్నారు. చెత్త సేకరణలో భాగంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి 'నేను సైతం మీతో పాటు వుంటా' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులతో స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయిస్తూ మరియు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, రంగోలి, క్యారమ్స్, చెస్ వంటి వివిధ రకాల ఆటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ప్రవీణ్, కమిషనర్ తిరుపతి, ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.శ్రీనివాసులు ,శాఖాధిపతులు కె.పి.ప్రతాప్, గాజుల ప్రవీణ, హాస్టల్ మేనేజర్ టి.నాగలక్ష్మి, కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్, రజియా సుల్తానా షకీల్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.వినయ్, కళాశాల భోదన భోదనేతర సిబ్బంది ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



డ్రయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డ్ పిజెఆర్ ఎన్‌క్లేవ్‌లో రూ.15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత మరుగునీటి డ్రయినేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మెన్ పాండురంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అమీన్పూర్‌ను క్లీన్ అండ్ గ్రీన్ మున్సిపాల్టీగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మహాదేవరెడ్డి, కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్, మహేందర్ రెడ్డి, నల్ల మాధవరెడ్డి, కొండకల శ్రీనివాస్, కొల్లూరి యాదగిరి, చౌటకూరి మైపాల్ రెడ్డి, ఆంజనే యులు, కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వినాయక మండపాలను సందర్శించిన పాండురంగారెడ్డి

నవతెలంగాణ-అమీన్‌పూర్

మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, నవనీత జగదీష్, మంజుల ప్రమోద్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్, చౌటకూరి మైపాల్‌రెడ్డి, ఆంజనేయులు, కొల్లూరి యాదగిరి, వివిధ కాలనీల వాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిలర్ నాని ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-జోగిపేట

మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కురుమవాడలో శ్రీ మల్లికార్జున యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు (నాని) ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను కౌన్సిలర్ చేతుల మీదుగా చేయించారు. అనంతరం సుమారుగా 300 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు మాట్లాడుతూ.. మన సాంస్కృతీ సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడాలని, నవరాత్రి ఉత్సవాలలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. యూత్ సభ్యులు ఆయనకు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాలనీవాసులకు అన్నదానం వడ్డించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు బిర్లా శంకర్, నాగరాజు, ప్రభు, మహేష్, అశోక్, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, శ్రీ మల్లికార్జున యూత్ సభ్యులు మల్లేశం, నాగరాజు, శివశంకర్, మహేష్, కిట్టు, భాను, అంజి తదితరులు పాల్గొన్నారు.

నాడు నిధుల కొరత.. నేడు నిధుల వరద

- అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న గ్రామాలు
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- నందిగామ, భానూరులో రూ. 3.45 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం,
- పాటిలో రూ.15 లక్షలతో చేపట్టనున్న దర్గా ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-పటాన్‌చెరు

గత ప్రభుత్వాల హయాంలో నిధుల కొరతతో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు.. నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని భానూరు, నందిగామ గ్రామాలలో రూ.3.45 కోట్ల అంచనాతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో ఘన స్వాగతం పలికారు. పాటి గ్రామంలో రూ.15 లక్షలతో చేపట్టనున్న దర్గా ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 60 ఏండ్లలో చేయలేని అభివృద్ధి పనులను గత 10 ఏండ్లలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేసి చూపెట్టడం జరిగిందన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా లక్షల రూపాయల విలువైన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందించడంతోపాటు, అర్హులైన వారికి గ్రామాలలో 75 గజాల ఇళ్లస్థలం అందించేందుకు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామన్నారు. నందిగామ, భానూరు గ్రామాల పరిధిలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్మించిన దుకాణాల సముదాయాల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు మాట్లాడాలని, మిగిలిన రోజులు అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయం ఆసన్నమైందని, ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, సర్పంచులు ఉమావతి గోపాల్, శ్రీనివాస్, లక్ష్మణ్, ఎంపీటీసీలు నాగజ్యోతి లక్ష్మణ్, యాదగిరి, కార్పొరేటర్లు పుష్ప నగేష్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, స్వామి గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



5000 లర్నింగ్ లైసెన్సుల పంపిణీ పూర్తవడంతో కేక్ కటింగ్

నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి నియోజకవర్గంలోని సదాశివపేట పట్టణంలో యువత విభాగం ఆధ్వర్యంలో 5000 లర్నింగ్ లైసెన్స్‌ల పంపిణీ పూర్తవడంతో కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. కాగా ఈ లైసెన్సుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని.. మొత్తం 18000 అప్లికేషన్ వస్తే.. అందులో ఇప్పటివరకు 5000 లర్నింగ్ లైసెన్స్ ఇచ్చామన్నారు. మిగతావి కూడా త్వరలోనే అందజేస్తామని అన్నారు. ఇవన్నీ కూడా చింతా ప్రభాకర్ సొంత నిధులతో ఇప్పించడం హర్షణీయమన్నారు. అలాగే ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిట్ల ప్రేమ్,ర్యకల వీరేశం, సోమశేఖర్, బరాడి శివ, నరేష్, భరత్, పవన్, రాము, శ్రీకాంత్, రఫీ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలనకు, సేవాభివృద్ధికి లయన్స్ క్లబ్ పెట్టింది పేరు



నవతెలంగాణ-సంగారెడ్డి

సమయపాలన పాటించడంలో.. సత్వర సేవలందించుటలో లయన్స్ క్లబ్‌ను మించింది మరొకటి లేదని లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ అధ్యక్షులు మంగళపర్తి వెంకటేశం అన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని నార్త్ కరోలినా రాష్ట్రంలో గల వేకౌంటీలోగల అపెక్స్ పట్టణంలో ఉన్న అపెక్స్ లయన్స్ క్లబ్‌ను మంగళపర్తి వెంకటేశం సందర్శించారు. ఈ సందర్భంగా క్లబ్ సమయపాలన, సేవా భావం పట్ల సభ్యులకు గల ఆసక్తిని గమనించి భారతదేశంలో గల లయన్స్ సేవలను వివరించారు. ఈ సమావేశంలో క్లబ్ అధ్యక్షులు లయన్ కేతీ ఫేబర్ అధ్యక్షతన జరిగిన క్లబ్ సమావేశంలో అపెక్స్ పట్టణ అగ్నిమాపక దళ అధికారి కార్ల్ని బట్లర్ కమ్యూనిటీ రిస్క్ రిడక్షన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జాన్ లిండే, కోశాధికారి రిచర్డ్ హెరాల్ ఉపాధ్యక్షులు బిల్ లెమన్ తదిథరులు పాల్గొన్నారు. కాగా సంగారెడ్డి జిల్లా పేరును అమెరికాలో చాటిచెప్పిన వెంకటేశంను సంగారెడ్డి క్లబ్ కార్యవర్గసభ్యులు ఇంచార్జ్ అధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి మల్లేశం, డిస్ట్రిక్ట్ చైర్మెన్లు రాములుగౌడ్,విజయెందర్‌రెడ్డి, రామప్ప, అనంతరావ్ కులకర్ణి పీఆర్ఓ రఘుపతి, ప్రభాకర్ రెడ్డి అభినందించారు.

రైతులకు శాపంగా ఎంపీ డిస్టలరీ పరిశ్రమ

- ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసన భరించలేక అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలు
- వ్యర్థ పదార్థాలతో పంట పొలాలకు రోగాలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని చౌటకూర్ మండల కేంద్రంలో ఉన్న ఎంపీ డిస్టలరీ లిక్కర్ పరిశ్రమ రైతుల పాలిట శాపంగా మారింది. ఇప్పటికే వాతావరణ ప్రతికూల పరిస్థితులతో పంటలు దెబ్బతింటుండగా.. మిగిలిన కాసింత పంట ఫ్యాక్టరీ వ్యర్థాలతో రోగాల బారిన పడుతున్నది.

పరిశ్రమ యాజమాన్యం ఇష్టారీతిన కాలుష్యం వదలడంతో చౌటాకూర్, పోసాన్‌పల్లి, ఉప్పరిగూడెం, బద్రిగూడెం, సుల్తాన్పూర్, సరాపల్లి తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా సుల్తాన్పూర్ గ్రామ శివారులో ఉన్న జేఎన్టీయూ కళాశాల విద్యార్థులు పరిశ్రమ దుర్వాసన భరించలేక తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నామని వాపోతున్నారు. అంతేకాకుండా 161 అకోలా నాందేడ్ జాతీయ రహదారి పైనుంచి వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. గత ఎనిమిదేండ్లుగా ఈ సమస్యతో సతమతం అవుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే చంటిక్రాంతి కిరణ్ దృష్టికి తీసుకెళ్లిన ప్పటికీ.. ఏమాత్రం స్పందించట్లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎంపీ డిస్టలరీ పరిశ్రమ యజమాన్యంపై తగు చరలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. లేనియెడల చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలంతా ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



'ధరణి' వచ్చినప్పటి నుంచే సమస్యలు



నవతెలంగాణ-జహీరాబాద్

ధరణి వచ్చినప్పటి నుంచి ఎంతో మంది రైతులకు కొత్త పాసు పుస్తకాలు రాక.. తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామచంద్ర అన్నారు. ఇప్పటికైనా ఆ పేద రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కోహిర్ మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో గల సర్వే నెంబర్ 81లోని రైతులకు.. ధరణి వచ్చిన నాటి నుండి నేటి వరకు కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వలేదన్నారు. దీంతో రైతు బంధుగాని బ్యాంకు రుణాలు గాని రైతులకు ఇవ్వట్లేదన్నారు. ఇదే విషయాన్ని పలుమార్లు తహసీల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్లామని.. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఇదే సర్వే నెంబర్‌పై ఒకేసారి దరఖాస్తు పెట్టుకోగా.. కొందరికి ఇచ్చి, మరికొందరికి ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. ధరణి గురించి గొప్పలు చెప్పడం కాదని.. ఈ సమస్య ఎందుకు పరిష్కారం కాలేదో ప్రభుత్వం, అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని.. లేనియెడల వారం రోజుల తర్వాత కుటుంబ సభ్యులతో పాటు తమ పశువులను తీసుకువచ్చి.. ఆర్డీవో కార్యాలయం ఎదుట సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరసన చేపడతామన్నారు. ఈ కార్యక్ర మంలో రైతులు శేఖర్, మొగులయ్య, రాములు, రవి, అబ్దుల్ అబ్దుల్ రషీద్ మియా, నాంచారి దేవయ్య, సంసన్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ అధ్యక్షుడి మృతి

- ఆర్థిక సాయం అందజేసిన గోదావరి అంజిరెడ్డి



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షుడు కుమ్మరి సుధాకర్ మృతి చెందాడు. కాగా మృతుని కుటుంబానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి.. శుక్రవారం మృతుని ఇద్దరు కుమార్తెల పేరు మీద రూ.20 వేల చొప్పున మొత్తంగా రూ.40 వేల చెక్కును మృతుడి భార్య రాణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు చింతల యాదగిరి, యువమోర్చా అధ్యక్షుడు అంజిరెడ్డి, కానుకుంట ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, వార్డ్ నెంబర్ కిషోర్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్, శక్తి కేంద్ర ఇంచార్జ బుచ్చగారి రామ్‌రెడ్డి, అధ్యక్షులు మురళి చారి తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి ఈ-పంచాయతీ ఆపరేటర్ల సమ్మె





నవతెలంగాణ-వట్‌పల్లి

మండల అభివృద్ధి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఈనెల 27 నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు ఎంపీడీవోకు సమ్మె నోటిసును శుక్రవారం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 26 లోపు తమ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేయాలని.. లేని యెడల 27 నుండి నిరవధిక సమ్మెకు రాష్ట్రస్థాయి యూనియన్ పిలుపునిచ్చిందని ఈ పంచాయతీ ఆపరేటర్ల సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సాయిబాబా తెలిపారు. 9 ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేదని వాపోయారు. తమను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : పంచాయతీరాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో గత 13 సంవత్సరాలుగా వీధిని నిర్వహిస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లను జూనియర్ అసిస్టెంట్లుగా పే స్కేల్ కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలని మండల ఈ-పంచాయతీ ఆపరేటర్లు ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్‌కు సమ్మె పత్రాన్ని అందజేశారు. ఆరు రకాల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ ఆదుకోవాలని కోరారు. సమ్మె పత్రాన్ని అందించిన వారిలో రవి, జగదీశ్వర్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- కొనసాగుతున్న నిరవధిక సమ్మె
- సంగారెడ్డిలో 24 గంటల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం









నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట 24 గంటలు రిలే నిరాహార దీక్షను సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ్మెలో ఉన్న అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై సకల జనుల సమ్మె చేసి అన్ని పనులు బంద్ పెట్టి తెలంగాణ సాధించుకున్నామన్నారు. అప్పుడు అంగన్వాడీ సెంటర్లు బంద్ పెడితే రాని ఇబ్బందులు.. ఇప్పుడు సమస్యల పరిష్కారం కోసం ముందస్తుగా నోటిసు ఇచ్చి బంద్ పెడితే వచ్చాయా అని ప్రశ్నించారు. వెంటనే అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. అంతేకాకుండా వారి న్యాయమైన డిమాండ్లన్నింటినీ పరిష్కరిం చాలన్నా రు. లేని యెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయ కులు యాదగిరి, జమున, మంగా, శశికళ, రజిత, విజయ, లక్ష్మి, సమీరా, వేగం, విజయ, లక్ష్మి, మంజుల, సుజాత, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : సమస్యలు పరిష్కారానికి అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా శుక్రవారం చేపట్టిన సమ్మెలో వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 12 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సమంజసం కాదన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు ఇందిరా, శేకమ్మ, సాయమ్మ, అరుణ, శోభారాణి, హిమబిందు, లక్ష్మి, సుమిత్ర, సావిత్రి, రమ కల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ రూరల్ : అంగన్వాడీ టీచర్లు, ఆయాలపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి.. అనంతరం వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంతారి నర్సింలు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి, వీణకుమారి, శాంతాబాయి పూలమ్మ విద్యవతి స్వరూప, అనురాధ, సత్య నిర్మల, లక్ష్మి, పుణ్యవతి, శ్యామల, పద్మ, అనిత, బాలమణి, , స్వరూప, లక్ష్మి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల కేంద్రంలో అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మెకు బీఎస్పీ మండలాధ్యక్షులు మహిపాల్ మద్దతు ప్రకటించారు. సమ్మెలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి సెంటర్ తాళాలు పలగొట్టడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, అంగన్వాడీ యూనియన్ నాయకులను చర్చలకు ఆహ్వానించాలని వారు ప్రభుత్వానికి కోరారు. ఏండ్ల తరబడి పనిచేస్తున్న నేటికీ కనీస వేతనం అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామన్న ముఖ్యమంత్రి..హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ నడిమింటి దావీద్, కార్యదర్శి రమేష్, పుష్పరాజ్, అంగన్వాడి యూనియన్ నాయకులు, యేసుమని, భ్రమరాంబ, మధులత, అనిత, భ్రమరాంబ, లక్ష్మి పాల్గొన్నారు.



ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను యువజన సంఘాలు ఘనంగా నిర్వహిస్తున్నాయని ఎన్ఎంఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో ఆటో యూనియన్, పద్మారావు నాగర్ కాలనీ, తేజ కాలనీ, శ్రీ వివేకానంద గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపాల్లో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్ఎంఆర్ యువసేనలో యువత ఎక్కువగా ఉన్నారని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటారని వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానన్నారు. కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఫైలేరియా పరీక్షలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 1, 2 తరగతి విద్యార్థుల రక్త నమూనా సేకరించి ఫైలేరియా పరీక్షలు నిర్వహించారు. ఫైలేరియా వ్యాధి నిర్మూలనలో భాగంగా టెస్ట్ వన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సఫియా సుల్తానా, ఏఎన్ఎం పుణ్యవతి, ఆశా వర్కర్లు విద్యార్థులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 23 సెప్టెంబరు 2023 | www.navatelangana.com

ఆధార్ నమోదు కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేస్తూ నిరసన



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వం ఆధార్ నమోదు కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని ఆధార్ కేంద్రం వద్ద వివిధ మండలాలకు చెందిన ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజలు మాట్లాడుతూ నర్సాపూర్‌లో ఒకే ఆధార్ కేంద్రం ఉండడంవల్ల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు ఇక్కడికి వచ్చి ఆధార్ నమోదు చేసుకోవాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆధార్ నమోదు కోసం రోజులు తరబడి పడిగాపులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థులు ఆధార్ కేంద్రం చుట్టూ రోజుల తరబడి తిరగడం వల్ల చదువును కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రతి మండలంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజలు ఉన్నారు.

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బక్కి వెంకటయ్య



నవతెలంగాణ- నిజాంపేట

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బక్కి వెంకటయ్యను సీఎం కేసీఆర్ నియమించినందుకు మండల మాలమహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్‌కు విధేయుడుగా ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన వెంకటయ్య సేవలను గుర్తించి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలంలోని భూంపల్లి గ్రామ సర్పంచిగా మొదలుకొని దుబ్బాక, మిర్దొడ్డి , జెడ్పీటీసీగా జిల్లా కోపరేటివ్ డైరెక్టర్‌గా పనిచేసి ప్రజలకు ఎన్నో సేవలందించారు. ఆయన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్‌గా నియమించారు. అక్బర్ పేట- భూంపల్లి మండలాన్ని ఏర్పాటు చేయడంలో ఎంతో కృషి చేశారని, ఇంకా ఉన్నత పదవులు స్వీకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

సాక్షి జర్నలిస్ట్‌పై దాడికి ఖండన



నవతెలంగాణ- చేగుంట

అల్లాదుర్గం సాక్షి జర్నలిస్ట్ వీరేందర్‌పై దాడి చేసిన ఎంపీపీ అనిల్ రెడ్డిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ చేగుంట మండల అధ్యక్షుడు టప్పు భానుచందర్ డిమాండ్ చేశారు. చేగుంట మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమని, జర్నలిస్టులకు రక్షణగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి జర్నలిస్టులకు రక్షణగా నిలవాలన్నారు.

మంత్రిని కలిసిన జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



నవతెలంగాణ-నర్సాపూర్

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును శుక్రవారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా హైదరాబాదులోని ప్రగతి భవన్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివంపేట మండలానికి బీసీ బందు, దళిత బంధు, మైనార్టీ బందును సాధ్యమైనంతవరకు అర్హులైన వారందరికీ ఇవ్వాలని జడ్పిటిసి మహేష్ గుప్తా హరీష్ రావును కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించినట్లు జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తెలిపారు.

సెల్ ఫోన్ టవర్ మరమ్మత్తు చేస్తూ కింద పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-చేగుంట

మండలంలోని ఉల్లి తిమ్మాయిపల్లికి చెందిన కమ్మరి రంజిత్ కుమార్ (33) దుబ్బాక మండలం రామక్కపెట్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద సెల్ ఫోన్ టవర్ రిపేర్ చేస్తూ ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. నెట్వర్కింగ్ వృత్తిగా పని చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా రిపోర్టర్‌గా పలు ఛానల్‌లలో పని చేస్తున్నాడు. రంజిత్ తండ్రి కమ్మరి వెంకటేష్ తెలంగాణ ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్‌కు రాష్ట్ర అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నాడు. అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, అందరి తలలో నాలుకగా ఉండే రంజిత్ యుక్త వయస్సులో మరణించడం పట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మజర్‌కు ఉత్తమ పోస్ట్‌మాస్టర్ అవార్డు



నవతెలంగాణ-వెల్దుర్తి

గ్రామీణ తపాల జీవిత బీమా 2022-23 సంవత్సరం లో తెలంగాణ రీజినల్‌లో రూ. 5 లక్షల టార్గెట్ పూర్తి చేసినందుకు పోస్ట్ మాస్టర్ మజార్‌కు ఉత్తమ అవార్డు అభించింది. శుక్రవారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన సన్మాన కార్యక్రమంలో వెల్దుర్తి పోస్మాస్టర్ మహమ్మద్ మజార్‌ను తెలంగాణ రీజినల్ లో బెస్ట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కే రవీందర్ ఉత్తమ పోస్మాస్టర్ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా పోస్ట్ మాస్టర్ మజార్ మాట్లాడారు. మెదక్ జిల్లాలోని తపాల శాఖ నిర్ణయించిన టార్గెట్‌ను పూర్తి చేసిన ఘనత దక్కిందన్నారు. మెదక్ జిల్లాలోనే కాక తెలంగాణ రీజినల్‌లో పూర్తిగా అచ్యుమెంట్ అయిన సందర్భంగా ఈ అవార్డుతో సత్కరించారు. మున్ముందు తనపై ఉంచిన బాధ్యతలను క్రమం తప్పకుండా నెరవేరుస్తానన్నారు.

కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే లక్ష్యం

- సెయింట్ మేరీస్ పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే సెయింట్ మేరీస్ పాఠశాల లక్ష్యమని పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇంట్రాక్టివ్ క్లబ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించే ఉద్దేశంతో పాఠశాలను 2001 విద్యా సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠశాలలో అత్యాధునిక సౌకర్యాలను విద్యార్థులకు , ఇంటిగ్రేటెడ్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు.

ఇంటరాక్ట్ క్లబ్ కమిటీ ఎన్నిక.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఇంటరాక్ట్ క్లబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ అంతర్జాతీయ మెజీషియన్, మోటివేటర్, సంఘ సేవకులు శ్యామల వేణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు అన్నారు. వారు విద్యార్థులతో మాట్లాడుతూ సమాజంలోని ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన విద్యార్థులకు చేయూత ఇవ్వడం కోసం ఈ కమిటీ పని చేస్తుందన్నారు. కమిటీ ప్రెసిడెంట్లుగా సిరి, అదివిత్, సెక్రెటరీలు గా జాగృతి, వర్షిత్ ట్రెజరీలుగా ప్రణవ్ సింహ, ప్రహలియాలను ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బాబు గౌడ్, అడ్వైజర్ హరి శంకర్, సెక్రెటరీ నరసింహ రెడ్డి, అట్రాక్టివ్ చైర్మన్ నెంబర్ చంటి, వాటర్ అండ్ శానిటేషన్ చైర్మన్ కర్ణాకర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్స్ కాటరాయప్ప, విజయపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం నిధుల కేటాయింపు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ముస్లిం అభ్యున్నతి కోసం నిధుల కేటాయింపులో భాగంగా గజ్వేల్ పట్టణం లోని మదీనా కాంప్లెక్స్ పెండింగ్ వర్క్ కోసం రూ.75 లక్షలు, మదీనా మస్జిద్ రిపేర్ వర్క్ కోసం రూ. 25 లక్షల నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ రాష్ట్ర నాయకులు విరాసత్అలీ, బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా , గజ్వేల్ మజీద్ కమిటీ సదర్ సయ్యద్ యూసుఫ్ అన్నారు. మాట్లాడుతూ నిధులు కేటాయించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డికు గజ్వేల్ ముస్లిం మైనార్టీల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీకి ముస్లింలు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. గజ్వేల్ ముస్లింల కోసం తొమ్మిది సంవత్సరాలుగా ఏ పార్టీలు చేయలేని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ముస్లిం ప్రజల కోసం కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు.. అందులో భాగంగా షాదిఖాన కోసం స్థలం కేటాయించి భవనం నిర్మించినట్లు వారు గుర్తు చేశారు. ఈద్గా కోసం స్థలం కేటాయించినట్లు వారు తెలిపారు. మదిన కాంప్లెక్స్ కోసం నిధులు మంజూరు చేసినట్లు వారన్నారు. ప్రతి రంజాన్ పండుగకు తోఫా రూపంలో కానుకలు ఇస్తున్నారని చెప్పారు. పేద ముస్లిం ఆడపిల్లల కోసం షాదీ ముబారక్ అనే పథకం ద్వారా లక్ష 116 రూపాయలు ఇవ్వడం గొప్ప వరమన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి మైనార్టీలు రుణపడి ఉంటామన్నారు.

పోస్టల్ కార్యాలయం తరలింపుపై కాంగ్రెస్ ఆందోళన

- రాస్తారోకోకు దిగిన పీసీసీ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలక్రిష్ణ
- సిద్దిపేటకు కార్యాలయం తరలిస్తున్నారంటూ ఆరోపణలు
- మంత్రి హరీష్, ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మ తీరుపై తీవ్ర అభ్యంతరం
- కార్యాలయం తరలించవద్దని డివిజనల్ మేనేజర్‌కు వినతి పత్రం

నవతెలంగాణ-మెదక్

మెదక్ పోస్టల్ కార్యాలయం తరలింపు దుర్మార్గమైన చర్య అని పీసీసీ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలక్రిష్ణ వ్యాఖ్యానించారు. శుక్రవారం మెదక్‌లోని హెడ్ పోస్టాఫీసు ముందు భారీ ఆందోళనలకు దిగారు. వందలాదిగా వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు మెదక్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ భారీ నిరసన చేపట్టారు. మంత్రి హరీష్, ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం పోస్టల్ డివిజనల్ మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించి మెదక్ నుంచి కార్యాలయం తరలించవద్దని విజ్ఞప్తి చేశారు. పోలీసులు రంగంలోకి దిగి కార్యకర్తలను పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం కాంగ్రెస్ నేతలను సొంత పూచికత్తు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మెదక్ నుండి మరో కార్యాలయం తరలింపునకు రంగం సిద్దమైందని, సుమారు 18 ప్రధాన కార్యాలయాలను సిద్ది పేటకు ఇప్పటికే తరలిపోగా, తాజాగా పోస్టల్ డివిజనల్ కార్యాలయం మెదక్ నుండి తరలిస్తున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇస్తే, హరీష్ ఎత్తుకెళ్తున్నాడని ఆరోపించారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ మెదక్‌లో పోస్టల్ డివిజనల్ కార్యాలయాన్ని మంజూరు చేసి అద్భుతమైన భవనం కట్టించారని, ఆ కార్యాలయాన్ని సిద్దిపేటకు తరలించాలని మంత్రి హరీష్ రావు కుట్ర పూరిత వైఖరికి తెరలేపారని ఆరోపించారు. మెదక్ నుంచి అనేక కార్యాలయాలను ఇప్పటికే తరలించారని, ఇందిరమ్మ ఇచ్చిన పోస్టాఫీసుపై కన్నేసి దాన్ని సైతం తరలిస్తున్నారని మండిపడ్డారు. పోస్టల్ డివిజనల్ కార్యాలయ తరలింపుపై మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డి ద్వారా తీవ్ర ఒత్తిడి, కుట్ర జరుగుతుందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే అసమర్థ వైఖరి వలన మెదక్ నుండి కార్యాలయాలు ఒక్కొక్కటిగా తరలిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో భవిష్యత్‌లో మరిన్ని ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జంగర్ల గోవర్ధన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, హఫీజ్ మొల్సాబ్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీలు శివకుమార్, ప్రసాద్ గౌడ్ రాయిన్ పల్లి ఎంపీటీసీ శ్రీహరి, సీనియర్ నాయకులు పంతులు బుమన్న, రామాయంపేట మాజీ పట్టణ అధ్యక్షులు డాకి స్వామి, అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు భారత్ గౌడ్, అనుదీప్ (విక్కీ), అసెంబ్లీ యువజన జనరల్ సెక్రటరీ సంతాప్ప, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, చిన్న శంకరంపేట్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాడూర్ నవీన్, సంజీవ్, అల్లాడి వెంకటేష్, కడియాల మల్లేష్, కోర్విపల్లి రాంచంధర్, బోగాడా భూపతిపూర్ సంజీవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం, మహిపాల్, నాగేందర్, గౌతమ్, సంపత్, చింటూ, లడ్డు, కిషన్, కోటి రాజు, మధుసుధన్, వెంకటేష్, బిక్షపతి, మహేష్, ప్రభాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఆశా వర్కర్లకు పారితోషికాలను రూ.18 వేలకు పెంచాలి

- ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గోపమ్మ,రేణుక
- సమ్మె నోటీసు అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

ఆశ వర్కర్ల పారితోషకాలను ప్రభుత్వం రూ.18 వేలకు పెంచాలని ఆశ వర్కర్ల మండల అధ్యక్ష , కార్యదర్శులు గోపమ్మ, రేణుక అన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఆశ వర్కర్లు సమ్మె నిర్వహిస్తున్నందున శుక్రవారం శివంపేటలో స్థానిక పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్‌కు ఆశ వర్కర్లు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు గోపమ్మ రేణుకా మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల నుంచి ఆశ వర్కర్లు గ్రామాలలో ప్రజలకు, రోగులకు సేవలందిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఆశ వర్కర్లను పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాలలోని రోగులకు బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తించి మందులు సరఫరా చేస్తున్నారన్నారు. వీటితోపాటు గర్భిని, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారు. కరోనా మహమూరి కాలంలో కరోనను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు అన్నారు. డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించింది, ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశలకు నేటికీ కనీస వేతనాలు నిర్ణయించకపోవడం బాధాకరమన్నారు. ఆశా వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం ఆశల పారితోషకాలను రూ.,18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. పారితోషికం లేని అదనపు పనులను ఆశా వర్కర్లతో చేయించవద్దన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ సాయి సౌమ్య, సంధ్యలకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమం లో ఆశా వర్కర్లు, సభిత, లక్ష్మి ,వెంకటమ్మ, అనసూయ, మాధవి, శ్యామల, స్వరూప, పద్మ , మంజుల, షాహిన, మమత, స్వప్న వివిధ గ్రామాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దీక్ష



నవతెలంగాణ-మెదక్

తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను, ఫీజు రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదలచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, సంతోష్‌లు అన్నారు. శుక్రవారం మెదక్ కలెక్టరేట్ ఎదుట భారత విద్యార్థి ఫెడరేషన్ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఒక్క రోజు దీక్ష కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 5 వేల కోట్ల వరకు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంగా విద్యార్థులు స్కాలర్షిప్ రాక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా మొండివైఖరి వహిస్తుందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్స్‌ను పెంచాలన్నారు. అలాగే స్కాలర్షిప్స్ విడుదలతో ఎలాంటి సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించాలన్నారు. అంతే కాకుండా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయకుండా పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను దృష్టిలో పెట్టుకొని స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జగన్, సహాయ కార్యదర్శి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలను చేపట్టాలి

- తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో చేపట్టాలని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్, డి.ఎస్.పి యాదగిరి రెడ్డిలు పేర్కొన్నారు. వినాయక నవరాత్రుల అనంతరం చేపట్టే నిమజ్జనం సందర్భంగా తూప్రాన్ పెద్ద చెరువు కట్టపైన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, డి.ఎస్.పి యాదగిరి రెడ్డిలు పట్టణంలో నిమజ్జనం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు కట్ట దారి పొడవునా లైటింగ్, గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్ , కమిషనర్ మోహన్ , సీఐ శ్రీధర్, ఎస్సై శివానందం , కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పిండి కారంపొడి మిల్లు ప్రారంభోత్సవం

- ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలోని దామరంచ గ్రామపంచాయతీ పరిధిలో ఆమ్లెట్ గ్రామం అక్కమ్మ పల్లి గ్రామంలో పిండి కారంపొడి మిల్లులను ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ స్థానిక సర్పంచితో కలిసి శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు చిన్న మొత్తాల పొదుపు సంఘం ఆధ్వర్యంలో మంజూరైన పథకాలను ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. అక్కమ్మ పల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్యకు మంజూరైన రూ రెండు లక్షలు సబ్సిడీ 70 వేలు బ్యాంకు లోన్ 1, లక్ష 30 వేలు లబ్దిదారుడు పొదుపు సంఘాల ద్వారా మంజూరైన పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు. బిల్లుల ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని సూచించారు. తీసుకున్న లోను క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి ధర్మారం దామరంచ సర్పంచులు ఎంపీటీసీలు డిపిఎం వెంకట్ శ్రీనిధి రీజినల్ మేనేజర్ గంగారం ఏపీఎం శంకరయ్య ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ రాహుల్ పంచాయతీ కార్యదర్శులు వార్డు నెంబర్ పాల్గొన్నారు.

మండల సమైక్య 15వ వార్షిక మహాసభ సర్వసభ సమావేశం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల సమైక్య 15వ వార్షిక మహాసభ సర్వసభ సమావేశం శుక్రవారం మండల సమైక్య అధ్యక్షురాలు భవాని అధ్యక్షతన నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి ఎంపీడీవో వెంకటలక్ష్మి హాజరయ్యారు. మండల సమైక్య అమలు చెల్లింపులు ఆదాయం సాధించిన విజయాలు రాబోవు సంవత్సరానికి ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని రీజనల్ మేనేజర్ గంగారం అన్నారు. ఇందులో వ్యక్తిగత ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. శిక్షణలను ఇవ్వడం జరుగుతుందన్నారు. తీసుకున్న ప్రతిలోను బ్యాంకు గ్రామ సంఘం అప్పులను అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. ప్రతి వ్యక్తి పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రభుత్వం మహిళలకు ప్రోత్సహం ఇస్తుందన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు తీసుకున్న అప్పులను 100% రికవరీ చేయాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ డి పి ఎం వెంకట్ శ్రీనిధి రీజినల్ మేనేజర్ గంగారం ఎస్సై మధుసూదన్ గౌడ్ ఏపీఎం శంకరయ్య హెచ్ఆర్ వినోద్, సి బి ఓ ఆడిట్ దత్తాత్రి సీసీలు సత్యం యాదగిరి శ్రీనివాస్ కిషన్ రజిత మండల సమ్మెకు అధ్యక్షురాలు భవాని కోశాధికారి సునీత, వినోద, శ్యామల, గ్రామ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు పాల్గొన్నారు.

రుణాలు తీసుకుని మహిళలు ఆర్థికంగా నిలబడాలి

- డీపీఆర్ఓ శ్రీనివాస్



నవతెలంగాణ-నార్సింగి

మహిళా సంఘాలు సభ్యులు ఆధునిక సమాజానికి అనుగుణంగా మార్పు చెందుతూ ముందుకు సాగాలని మెదక్ జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డీపిఆర్ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ నర్సమ్మ అధ్యక్షతన నిర్వహించిన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ 6వ వార్షిక సర్వసభ్య సమావేశానికి డిపిఆర్ఓ పి.డి శ్రీనివాస్, ఎంపీపీ చిందం సబిత రవీందర్, స్టేట్ బ్యాంక్ నార్సింగి శాఖ మేనేజర్ రంజన్ భూషణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడి శ్రీనివాస్ మాట్లాడుతూ నార్సింగి మండలంలో ఉన్న 357 మహిళా గ్రూపులు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుంటూ, ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ సమాజానికి అనుగుణంగా సరికొత్త వ్యాపారాల్లో రాణిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలన్నారు. అనంతరం అతిథులకు మండల సమాఖ్య సభ్యులు, ఐకేపీ సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అశోక్ . సీసీలు శంకర్ యాదవ్, సుల్తానా, అకౌంటెంట్ రమేష్, రైతుబంధు మండల సమన్వయ సమితి అధ్యక్షుడు లింగారెడ్డి, వివిధ గ్రామాల విఓఏ లు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


మేలు జాతి పశువులతో రైతుల అభివృద్ధి



నవతెలంగాణ-పాపన్నపేట

మేలు జాతి పశువులతో రైతన్నలు అభివృద్ధి చెందే అవకాశాలు ఎంతగానో ఉన్నాయని పాపన్నపేట మండలం పశువైద్యాధికారి డాక్టర్ నాగార్జున పాటిల్ వెల్లడించారు. పాపన్నపేట మండల పరిధిలోని రామతీర్థంలో శుక్రవారం జిల్లా పశు గణాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ, విజయ డైరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు వ్యవసానికి తోడు మేలుజాతి పశువులను పెంచుకోవాలని, పంటల పైన ఎంత శ్రద్ధ చూపుతామో, పశువుల ఆరోగ్యం పైన అంతే శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగం లక్ష్మిదుర్గయ్యా, డా. నాగార్జున పాటిల్, గోపాల మిత్ర సూపర్‌వైజర్ శ్రీనివాస్ రెడ్డి. వెటర్నరీ అసిస్టెంట్ నవీన్. డైరీ మేనేజర్ రజిత లక్ష్మినారాయణ సభ్యులు సాయిరెడ్డి పాడి రైతులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని హరితహారంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు పంచమి రేణు కుమార్ పేర్కొన్నారు. జెడ్పీ ఛైర్పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో హరితహరంపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ చేపట్టాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు పాటుపడాలని అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. గ్రామ ప్రజలకు అర్థమయ్యే విధంగా కళాకారుల చేత ఆట పాట లతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నందిని వార్డు సభ్యులు ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ సీనియర్ మేట్ నాగమణి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మురళీ యాదవ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-చిలిపిచేడ్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్ త్వరగా కోలుకోవాలని కోరుతూ శ్రీ చాముండేశ్వరి దేవి దేవాలయంలో బీజేపీ నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. మెదక్‌లో కేసీఆర్ దిష్టిబొమ్మదహనం చేసే సమయంలో ప్రమాదవశాత్తు కాలడం జరిగింది. కావున మురళి యాదవ్ తొందరగా కోలుకోవాలని చిలిపిచేడ్ మండల బీజేవైఎం అధ్యక్షులు సత్యం ఆధ్వర్యంలో శ్రీ చాముండేశ్వరి మాతకు కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో చిలిపిచేడ్ మండల బీజేపీ అధ్యక్షుడు దశరథ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు లస్కర్ వెంకటేశం, శ్రీనివాస్, మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు ఆనంద్, అజ్జమరి మాజీ సర్పంచ్ నాగేష్, దశరథ్, మండలంలోని అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు సిద్ధి రాములు, యాదగిరి, అర్జున్, రమేష్, సాయి, ప్రసాద్, శివకుమార్, ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనదారులు నియమాలను విధిగా పాటించాలి





నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని నార్సింగి - మిర్జాపల్లి రోడ్డుపై నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దిన్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు మద్యం తాగి వాహనాలను నడపవద్దని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ నియమాలను పాటించాలని, లేనిచో వారి పై చట్టరీత్య చర్య లు తీసుకుంటామని అన్నారు. అనంతరం శేరిపల్లి గ్రామంలోని వినాయక మండపాలను సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించారు.

ఏడుపాయల ఈఓగా మోహన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల ఈఓగా మోహన్ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన సార శ్రీనివాస్ చాకరి మెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆలయానికి బదిలీ అయిన విషయం తెలిసిందే. మోహన్ రెడ్డి సంగారెడ్డి జిల్లా గణేష్ గడ్డ ఆలయం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

తల్లుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



నవతెలంగాణ-జగదేవపూర్

చిన్న పిల్లలు గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అలిరాజపేట సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 2వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ సంబరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలు, చిన్నపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మంచి పోషకాలు కలిగిన పౌష్టిక ఆహారాన్ని అందించినట్లైతే వారికి మంచి రోగ నిరోధక శక్తిని అందించిన వారవుతారన్నారు. గుడ్లు, పాలు, పండ్లు రోజు వారి ఆహారంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, అంగన్వాడీ వర్కర్స్ రేణుక, సరిత, అనిత,ఆశ వర్కర్స్ కవిత, మహేశ్వరి మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

లీటర్‌కు రూ. 4 బోనస్ ఇవ్వాలని నిరసన



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సీఎం కేసీఆర్ 2018 లో ఎన్నికల్లో పాల ఉత్పత్తిదారులకు లీటర్‌కు రూ.4 బోనస్ ఇస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో పాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారులు మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు పాల ఉత్పత్తిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పాడి పశువులను నమ్ముకొని జీవిస్తున్న పాల ఉత్పత్తిదారుల కు వెంటనే బోనస్ చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాల ఉత్పత్తి దారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు.

ప్లాస్టిక్‌ను నిర్మూలించి పర్యావరణం కాపాడుదాం



నవతెలంగాణ-నంగునూరు

ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడుకుందామని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా అన్నారు. శుక్రవారం నంగునూరు మండలం వెంకటాపూర్, రాజగోపాల్ పేట, బద్దిపడగ, రాంపూర్, అక్కెనపల్లి, తదితర గ్రామాల్లో మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు ఉపాధి కూలీలకు జ్యూట్ బ్యాగులు, స్టీల్ క్యారేజ్ డబ్బా, స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సొసైటి చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి,రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మార్కెట్ , సొసైటి మాజీ డైరెక్టర్లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు వేగవంతం చేయాలి

- ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

రోడ్డు పనులు వేగవంతం చేయాలని గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యంరెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్‌తో కలిసి వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లను వెంటనే పూర్తి చేయాలని ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని ఆయన అధికారులకు సూచించారు. అండర్ డ్రైనేజీ పనులు ఆపకుండా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. 11వ వార్డులో శివాజీ విగ్రహం నుంచి బ్యాంకు యాదగిరి ఇంటి వరకు గల సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలంటే యూజీడి పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ విద్యాధర్, ఇంజనీరు కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను బలోపేతం చేస్తాం

- కమిషన్ కమిటీ చైర్మన్ బి. వెంకటయ్య



నవతెలంగాణ-గజ్వేల్

ఎస్సీ ఎస్టీ కమిషన్‌ను బలోపేతం చేస్తామని కమిషన్ కమిటీ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో ఆయనను స్థానిక కౌన్సిల్ సభ్యులు బొగ్గుల చందు, అర్చన శివకుమార్ కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల కృషితో ఎస్సీ ఎస్టీ కమిషన్ మరింత బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం తరపున ఎస్సీ ఎస్టీలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-చేర్యాల

సిద్దిపేట జిల్లా తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేట (చేర్యాల) లో 2023-24 విద్యా సంవత్సరానికి ఎమ్మెస్సీ ఎస్,బి జెడ్స్,బీఏ, బీ.కం(కంప్యూటర్ అప్లికేషన్స్) కోర్సులలో విద్యార్థినీలు చేరడానికి స్పాట్ అడ్మిషన్లు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సునిత శుక్రవారం తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులను తల్లిదండ్రులు కళాశాలలో చేర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెరిట్ ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందని, అడ్మిషన్ పొందడానికి ఎస్ఎస్సీ, ఇంటర్ మెమోలు, ఇంటర్ టీసి, ఆధార్, కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,8 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని కోరారు. మిగతా వివరాల కోసం 7995660882, 9347980096 ఫోన్ నెంబర్ల కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామంలో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శుక్రవారం పందిళ్ళ గ్రామంలో సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ స్వచ్చత హే సేవ కార్యక్రమంలో భాగంగా వార్డులలో అవగాహన చేపట్టమన్నారు. రోడ్లపై, వార్డులలో, ఇంటి పరిసరాలలో చెత్త వేయరాదని , ఇంటి వద్ద పరిశుద్ధంగా ఉంటేనే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మహిళలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠదామాలను సైతం వదలని దుండగులు



నవతెలంగాణ-జగదేవపూర్

వైకుంఠ దామం తలుపులు దుండగులు బద్దలు కొట్టిన సంఘటన జగదేవపూర్ మండల పరిధిలోని పలుగుగడ్డ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం వరకు యధావిధిగా ఉన్నాయన్నారు. పక్కనే గల పల్లె ప్రకృతి వనంలో ప్రతి రోజు వచ్చే కూలీలు గమనిస్తూనే ఉంటారు కానీ శుక్రవారం తెల్లవారు అక్కడికి రోజు మాదిరిగానే వెళ్లగానే తాళం పగలగొట్టి తలుపులు విరగగొట్టినట్లు గమనించారు. స్థానిక సర్పంచ్ రాజేశ్వరి రవి సమాచారాన్ని అందించారు. దుండగులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బాలునిపై కోతుల దాడి



నవతెలంగాణ-గజ్వేల్

బాలునిపై కోతులు దాడి చేసిన సంఘటన గురువారం సాయంత్రం గజ్వేల్ పట్టణంలో చోటుచేసుకుంది. లక్ష్మీ ప్రసన్న కాలనీ సమీపంలో ఉన్న మురళీకృష్ణ దేవాలయం వద్ద మొరం మహేందర్ రెడ్డి, రేఖ దంపతుల కుమారుడు అర్జున్ రెడ్డి(8) సాయంత్రం ట్యూషన్‌కు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో కోతులు మీద పడి గాయపరిచాయి. కాళ్లకు చేతులకు తీవ్ర గాయాలు చేశాయి. బాలుడిని కోతులు చుట్టుముట్టిన విషయాన్ని స్థానికులు గమనించి కోతులను తరిమికొట్టి బాలుడిని ఆసుపత్రికి తరలించారు. పట్టణంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని చెప్పాలి. స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా కుంకుమార్చన పూజ

నవతెలంగాణ-గజ్వేల్: వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలో అయ్యప్ప నగర్ లో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 15వ వార్డ్ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, ఉత్సవ కమిటి అధ్యక్షులు మోతే వీరారెడ్డి, ఉపాధ్యక్షులు మందాల తిరుపతిరెడ్డి, సహాయ కార్యదర్శులు వగ్గు మల్లేశం, రేకుల అంజి రెడ్డి, కోశాధికారి అలివేలు నారాయణ రెడ్డి, కమిటీ సభ్యులు కాసం వీరేశం, ముత్తంగి జీవన్ రెడ్డి, పెద్ది ప్రభాకర్ రెడ్డి, దుర్గం వేణు, సూర్యారావు, రేకుల వెంకట్ రెడ్డి, గురప్పగారి రాజులు, పిస్కోజి శివ, వేలూరి శంకర్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్, పంజాల నరేష్ గౌడ్, పడాల మల్లేశం, మర్రి రామ్ రెడ్డి, గుజ్జేటి కిరణ్, వంశీ, సాయి, మణితేజ, సాయి కృష్ణ, భరత్ సుమంత్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రెవిన్యూ డివిజన్ ఏర్పాటులో విఫలమైన అధికార పార్టీ నాయకులు

- రెడ్డి సంఘం మండల నాయకుడు నారాయణరెడ్డి
- 12వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్షలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా సీఎం కేసీఆర్ చేత ప్రకటన చేయించడంలో అధికార పార్టీ నాయకులు విఫలమయ్యారని రెడ్డి సంఘం మండల నాయకుడు, చేర్యాల పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణరెడ్డి అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం జేఏసీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షలు శుక్రవారం 12వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో చేర్యాల పట్టణ రెడ్డి సంఘం నాయకులు కూర్చోగా వారికి జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి పూల మాల వేసి జేఏసీ కండువాలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా దీక్షల నిర్వాహణ కోసం రెడ్డి సంఘం తరపున రూ. 2016లు జేఏసీకి అందజేశారు. అనంతరం నారాయణ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ డివిజన్ ప్రకటన చేయించిన తర్వాతే బీఆర్ఎస్ నాయకులు ఈ ప్రాంతంలో తిరగాలని లేని యెడల అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. దీక్షల్లో మంద లక్ష్మారెడ్డి, మిట్టపల్లి నర్సిరెడ్డి, ఆముదాల శ్రీనివాసరెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, బందెల రామ్ రెడ్డి, బందెల లక్ష్మారెడ్డి, మంద మల్లారెడ్డి, ఆముదాల నర్సిరెడ్డి, ఆముదాల దుర్గారెడ్డి, ఆముదాల వెంకటరెడ్డి, ఎడమల శ్రీనివాసరెడ్డి, ఆముదాల అనిల్ కుమార్ రెడ్డి, మిట్టపల్లి సత్యనారాయణరెడ్డి, మిట్టపల్లి తిరుపతిరెడ్డి, పుర్మ వాసుదేవ రెడ్డి, ఆముదాల రంజిత్ రెడ్డి కూర్చోగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కందుకూరి సిద్ధి లింగం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు తడక లింగం, జేఏసీ మండల నాయకులు తాడెం ప్రశాంత్, బిజ్జ రాము, చంద శ్రీకాంత్, పోతుగంటి ప్రసాద్, బోయిని మల్లేశం, తాడెం వెంకట స్వామి తదితరులు సంఘీభావం తెలిపారు.

ఎస్ఎఫ్ఐ ఫీజు దీక్ష విజయవంతం



నవతెలంగాణ-సిద్దిపేట

భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రం ముస్తాబాద్ చౌరస్తా వద్ద సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ మాట్లాడుతూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష నిర్వహించామని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ పెంచాలన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో విద్యార్థుల నుంచి ఫీజులు వసూళ్లు చేయకుండా ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. స్కాలర్షిప్‌తో సంబంధం లేకుండా విద్యార్థులకి సర్టిఫికెట్స్ అందించాలనే డిమాండ్లతో ఫీజు దీక్ష చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల చిన్న చూపు చూస్తోందన్నారు. దాదాపు 5 సంత్సరాల నుంచి రూ 5177 వేల కోట్లు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ పెడింగ్‌లో వుందన్నారు. ఈ కారణంతో కళాశాలలో ఫీజులు కట్టలేక అనేక మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని, వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున విద్యార్థుల తో కలసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ఫీజు దీక్షలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నాచారం శేఖర్, చెప్యాలా సంతోష్, నాయకులు మధు, అభిషేక్ , రాకేష్, వినయ్, పవన్, చరణ్, సందీప్, పాల్గొన్నారు

ఆటకెక్కిన ఇంద్ర పార్క్ చౌరస్తా సుందరీకరణ

- ఏడాదికాలంగా హడావుడి చేస్తున్న అధికారులు, పాలకవర్గం
- ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఇంద్ర పార్క్ చౌరస్తా సుందరీకరణ పనులు ఆటకెక్కినట్లు కనిపిస్తుంది. ఏడాది కాలంగా మున్సిపల్ పాలకవర్గం, ట్రాఫిక్ పోలీసులు పరిశీలనతోనే కాలయాపన కొనసాగుతుంది. స్థానిక ఇంద్ర పార్క్ చౌరస్తా వద్ద సుందరీకరణ పనులు చేపట్టాలని మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేసింది. మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, ఏసిపి రమేష్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు పలుసార్లు పర్యవేక్షణ చేసి ఇందిరా పార్క్ సర్కిల్ చౌరస్తాను సుందరీకరణ ఎలా చేయాలనే విషయమై చర్చించారు. కానీ ఇప్పటివరకు అమలు కావడం లేదు. దీంతో ట్రాఫిక్ ఇబ్బంది చాలావరకు వస్తున్నాయి. ఇంద్రపార్క్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణలకు రూ 50 లక్షల నిధులను కేటాయించారు. ఇందులో అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ పనులు పూర్తయి ఏడాది కావస్తుంది. ఇంద్ర పార్క్ చౌరస్తా పనులు మాత్రం విస్తరణకు నోచుకోవడం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని చెప్పాలి. రోజురోజుకు పట్టణ విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో రోజుకు 50, వేలమంది రోజుకు రాకపోకలు సాగిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వ్యాపారం నిమిత్తంతోపాటు ఇతర పనులపై గజ్వేల్ పట్టణానికి రాకపోకలు సాగిస్తున్నారు. ఇందులో భాగంగా వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులు 25 వేల మంది వరకు గజ్వేల్ పట్టణానికి విద్యాభ్యాసానికి వస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్రాల, ప్రాంతాల నుంచి ఉన్నత అధికారులు, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు పర్యవేక్షిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రజ్ఞాపూర్ నుంచి గజ్వేల్ వరకు రోడ్డు డివైడర్ విస్తరణ పూర్తయినప్పటికీ ఇంద్ర పార్క్ చౌరస్తా పనులు నిలిచిపోయాయి. ముఖ్యంగా ఇంద్ర పార్క్ చౌరస్తా విస్తరించాలంటే పక్కన ఉన్న భవనాలను కొంతమేరకు తొలగించాల్సిన అవసరం ఉం టుందని అధికారులు, మున్సిపల్ పాలకవర్గం భావిస్తుంది. చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహం ఉండటం వల్ల స్థానిక కాంగ్రెస్ నాయకులతో కూడా చర్చించాల్సిన అవసరం ఉంటుంది. చౌరస్తా విస్తరించిన అందులోనే ఇందిరమ్మ విగ్రహం ఉండాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ సంబం ధిత శాఖ అధికారులకు ఇప్పటికే సూచించారు. ఇప్పటికైనా పనులు ప్రార ంభించి సుంద్రీకరణ పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

త్వరలోనే పనులు ప్రారంభిస్తాం : కమిషనర్ విద్యాధర్

గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా, ఇంద్ర పార్క్ చౌరస్తా సుందరీకరణకు రూ 50 లక్షల నిధులు మంజూరు చేయగా ఇందులో అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ పనులు పూర్తయ్యాయి. ఇంద్ర పార్క్ చౌరస్తా సుంద్రీకరణ పనులను త్వరలోనే ప్రారంభిస్తాం. సంబంధిత ఏజెన్సీ ఇటీవలనే ముందుకొచ్చిందన్నారు. పార్క్ పనులు చేపట్టే దశలో ప్రజలు సహకరించాల్సిన అవసరం ఉంటుందన్నారు.

ప్రజలకు అందుబాటోలు ప్రభుత్వం పథకాలు

- ఎంపిపి బాలేశం గౌడ్



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి బాలేశం గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. డెంగ్యూ వ్యాధులు ప్రబలుతున్న సందర్భంగా దోమలకు ప్రజలు దూరంగా ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. చిన్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్యశాఖ వారు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సందర్భంగా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రెండు రోజులు వరుసగా జ్వరం ఉంటే రక్త పరీక్షలు చేయుంచుకోవాలన్నారు. మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బల్ మాట్లాడుతూ దండం పెడుతున్న మైనార్టీ షాదిఖానా ఏమైంది అంటూ దీనంగా వేడుకున్నారు. కోటి రూపాయలతో మైనార్టీ షాదిఖానా మంజూరైందని, ఇపటికి మరమ్మతులకు నోచుకోలేదన్నారు. అనంతరం సర్పంచ్‌లు నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ కార్యాలయాలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని వాటిని తొందరగా పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. ఉపాది హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి అవకాశం ఉందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ ద్వారా పూర్తి చేసిన పనులను గురించి తెలిపి నూతన పనులకై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి పిఏసీఎస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, వైస్ ఎంపిపి భగవాన్, ఎంపిటిసిలు కిరణ్ గౌడ్, కవితా శ్రీనివాస్ రెడ్డి, కావ్య దర్గయ్య,రమ్యరవి, మహేందర్ రెడ్డి, స్రవంతి శివకుమార్, మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బల్, సర్పంచ్ ఫోరమ్ మండల అధ్యక్షుడు రచర్ల నరేశ్ ,చంద్రశేఖర్ గుప్త, భానుప్రకాశ్, భిక్షపతి, బాల్ లక్ష్మీ ఐలయ్య, లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి,యదవరెడ్డి,పిట్టల రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక కాంగ్రెస్‌లో టికెట్ టెన్షన్

- ఎవరికివారు జోరుగా ప్రయత్నాలు,పెద్దల చుట్టూ ప్రదక్షిణలు
- కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్కంఠ

నవతెలంగాణ- దుబ్బాక

కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలవాలనుకుంటున్న ఆశావాహులు టికెట్ సాధనపై దృష్టి పెట్టారు. ఇందుకు సంబంధించిన ప్రయత్నాల్లో జోరు పెంచారు.అభ్యర్థుల బలబలగాలు, సర్వేల ఆధారంగా టికెట్ కేటాయింపు ఉంటుందని అధిష్టానం స్పష్టం చేసినా ఎవరికి వారే తమవంతుగా ప్రయత్నాలు చేస్తున్నారు. టికెట్ ఎవరికి వరిస్తుందోనన్న చర్చ నియోజకవర్గంలో జోరుగా సాగుతుంది. కాంగ్రెస్ పార్టీ నుంచి దుబ్బాక అసెంబ్లీకి నలుగురు పోటీ పడుతున్నట్లు సమాచారం. టిపిసిసి ప్రచార కమిటీ మెంబర్, అధికార ప్రతినిధి కత్తి కార్తీకగౌడ్, కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి, మద్దుల గాల్ రెడ్డిలు టికెట్ కోసం పోటీ పడుతున్నారు.తొలి జాబితాలో ఎవరిని, తుది జాబితాలో ఎవరిని చేరుస్తారన్న సందేహం పార్టీ శ్రేణుల్లో నెలకొంది. టికెట్ ఆశించే వారు తమ వర్గీయులు,అనుచరుల ముందు తమకే టికెట్ ఖాయమన్న ధీమాను వ్యక్తపరుస్తున్నారు.గత కొద్ది రోజులుగా ఇదే పనిలో భాగంగా హైదరాబాద్‌లోనే మకాం వేశారు. సోమవారం నుంచి గాంధీభవన్‌లో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ప్రారంభమవడంతో అందరిలోనూ ఆసక్తి నెలకొంది. బిఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా కొత్త ప్రభాకర్ రెడ్డిని ఇది వరకే ఆ పార్టీ అధిష్టానం ప్రకటించడంతో బీఆర్ఎస్ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో దూసుకెళ్తున్నారు. అయితే కాంగ్రెస్ శ్రేణుల్లో మాత్రం తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎవరికి వారే తమ నాయకుడికే టికెట్ దక్కుతుందంటే తమ నాయకుడికే దక్కుతుందన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ నెలాఖరు నాటికి అధిష్టానం తొలి జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీలో టికెట్ల పోరు రోజురోజుకు పెరుగుతోంది. అధిష్టానం ఎవరి పేరును ప్రకటిస్తుందోనన్న ఉత్కంఠ దుబ్బాక కాంగ్రెస్ శ్రేణుల్లో నెలకొంది.

ప్రజలను ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన



నవతెలంగాణ -గజ్వేల్

పద్మశాలి సంఘం పద్మశాలి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద సాధనసురుల కళా ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. శుక్రవారం రెండు గంటల పాటు ఈ ప్రదర్శన సాగింది. సాధనసురులు ప్రేక్షకులను ఎంతో అలరించారు. రకరకాల విన్యాసాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. కార్యక్రమం అనంతరం సాధన సురుల ప్రతినిధి అయిన చింతకింది సుదర్శన్ చల్లూరుని వారి బృందాన్ని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ ఒంటేరి యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న. రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ మాదాసు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పద్మశాలి సంఘ అధ్యక్షులు తలకొక్కుల దుర్గాప్రసాద్, స్వర్గం రాజేశం గుండు కాశీ ప్రసాద్ కాముని మురళి తుమ్మ శ్రీనివాస్ సూరలింగం గుండు లక్ష్మణ్ ఆడెపు బాలచంద్రం పి లక్ష్మణ్ గాడిపల్లి శ్రీనివాస్ బలరాం పేర్ల శ్రీనివాస్ ఎడెల్లి శ్రీనివాస్ పాసికంటి శ్రీనివాస్ రాజారాం లాగిశెట్టి దుర్గం మాదాసు కృష్ణ టీ. రాజేశమ్ పద్మశాలి యూత్ అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్ గుండు మల్లేశం వడ్డేపల్లి రాజు చంద్రశేఖర్ శేర్ల నర్సింలు గాడిపల్లి ఎల్లంరాజు దార సంతోష్ హనుమండ్ల నాగరాజు దావత్ సతీష్ సబ్బని చంద్రమౌళి శివ పెండెం వెంకటేష్ పెండెం కృష్ణ వడ్డేపల్లి రమేష్ మెరుగు శ్రీనివాస్ రాజశేఖర్ వేణుగోపాల్ చిలువేరు వెంకటేష్ మసన భాస్కర్ పలువురు నాయకులు సంఘ పెద్దలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

స్టీల్ బ్యాంకును సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో వివిధ శుభకార్యాలకు వస్తువులను అందించేందుకు ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును చైర్మెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ ఇంట్లో జరిగే శుభకార్యాలకు, వివాహాలకు, అన్నదాన కార్యక్రమాలకు పట్టణంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును వాడుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్ల వాడకం, పేపర్ ప్లేట్ల వాడకం, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ స్పూన్లు, సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడకుడదని వాటికి బదులు స్టీల్ వస్తువులను వాడుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ అనేది క్యాన్సర్‌కు ముఖ్య కారణమని, ఆరోగ్యం కాపాడుకోవాలంటే స్టీల్ వస్తువులనే వాడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్స్ నళిని దేవి, మ్యాదరబోయిన వేణు యాదవ్, గోవిందు రవి, బొజ్జ హరీష్ , కో ఆప్షన్ మెంబర్స్ ఐలేని శంకర్ రెడ్డి , అయుబ్ తదితరులు పాల్గొన్నారు

చలో హైదరాబాద్‌కు తరలిన గీత కార్మికులు

నవతెలంగా-హుస్నాబాద్ రూరల్

కల్లుగీత కార్మికుల సమస్యలపై తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం హైదరాబాదులో చేపట్టిన సమావేశానికి శుక్రవారం హుస్నాబాద్ గీత కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కల్లుగీతా కార్మిక సంఘం నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. బీసీ బందు పథకం, ప్రమాద బీమా 10 లక్షల పెంపు చేయాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కల్లుగీతా కార్మిక సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ ఉండేదని. తెలంగాణ వచ్చిన తర్వాత గీత కార్మికులకు బడ్జెట్ పెట్టకుండా కార్పొరేషన్ ఎత్తి వేయడం జరిగిందన్నారు.

గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా జాగ్రత్తగా వ్యవహరించాలని గజ్వేల్ ఏసిపి ఎం . రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం వరుస వర్షాలతో గ్రామాలన్ని తడిగా ఉన్నాయన్నారు. గణేష్ మండపాల వద్ద డెకరేషన్లకు వేసుకున్న ఎలక్ట్రికల్ వస్తువులను ఎర్తింగ్ రాకుండా చూసుకోవాలన్నారు. ప్రతిఏటా మండపాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్న దృశ్యాలను పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. మండపాల నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉంటే నిమర్జనం సజావుగా సాగుతుందన్నారు. నిమజ్జన సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ రాత్రి 10 గంటల లోపు నిమజ్జనం ముగించుకోవాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి లూస్ వైర్లు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. కరెంటు స్తంభాల వద్ద మండపాలు ఏర్పాటు చేసిన వాళ్లు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఈసారి వినాయక నిమర్జనం సంతోషంగా చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

తొమ్మిది సంవత్సరాల తర్వాత భారికేడ్లు తొలగింపు



నవతెలంగాణ-గజ్వేల్

తొమ్మిది సంవత్సరాలుగా పోలీసులు ఇంద్ర పార్క్, వర్గల్ కమాన్ సమీపంలో ఏర్పాటు చేసిన తీగల జాలి భారీకేడ్లను స్థానిక కౌన్సిలర్ గుంటూర్ శిరీష రాజు శుక్రవారం దగ్గరుండి తొలగించారు. పట్టణ ప్రజలకు ఈ భారీ కేడ్లు తలకు మించిన సమస్యగా మారింది. 2014లో కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా నామినేషన్ రోజు 150 అడుగుల పొడవున ఇనుప తీగల భారీ కేడ్లను ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేశారు. వర్గల్ కమాన్ నుంచి సంగాపురం, అదే దారిలో నివాసముంటున్న ప్రజలు ప్రతినిత్యం ఇబ్బందులు పడుతున్నారు. నిమిషాలకొద్దీ నిరీక్షణ చేసి రోడ్డు దాటాల్సి వస్తుంది. ఈ మధ్యన జాలీలు ఎక్కడికక్కడ పడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన స్థానిక కౌన్సిల్ సభ్యులు గుంటూరు శిరీష రాజు శుక్రవారం జెసిబి సాయంతో వాటిని తొలగించి ప్రయాణికులకు ఊపిరి పీల్చుకునే విధంగా చేశారు. సోషల్ మీడియాలో చాలా రోజులుగా సమస్య ఉందని చర్చ జరిగినా ఫలితం లేకపోయింది. కౌన్సిలర్ ముందుకు వచ్చి ఈ సమస్యను పరిష్కరించడంతో వాహనదారులు, నడకదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మద్దూరు

అక్టోబర్ 6,7,8 వ తేదీలలో హైదరాబాద్‌లో జరిగే ఫోటో ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు దొంతుల శ్రీకాంత్ కోరారు ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ఫోటో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గొట్టె పరమేశ్వర్, భూర్గు శంకర్, కొరిగింజ శేఖర్,సింగపాక బాబు జగ్గని దయాకర్, ఇప్పకాయల శ్రీకాంత్, శ్రీధర్,షాదుల్లా,పాకాల కిరణ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి సంతోష్‌ను సన్మానించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్ని సంతోష్‌ను పలువురు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం శుక్రవారం గజ్వేల్‌లో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి స్వగృహంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఐ వీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఎన్ సీ సంతోష్‌కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పొందాలని, వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆశీస్సులు ఉండాలన్నారు. సిద్దిపేట జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు.

వాలీబాల్ కోచ్ పోస్టు కొరకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిద్దిపేట:

కాంట్రాక్ట్‌పై వాలీబాల్ కోచ్‌ల కొరకు అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి నాగేందర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వాలీబాల్ అకాడమీలో ఇద్దరు పురుషులు, ఒక మహిళ కోచ్ కోసం దరఖాస్తులు కోరుతున్నామని, వారికి వేతనం రూ. 22,800/- ఉంటుందని తెలిపారు. బిపిఈడి డిగ్రీ లేదా ఎంపీ ఈ డి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల నుంచి ఉండాలని, ఎన్ ఐ ఎస్ డిప్లొమా (రెగ్యులర్) లేదా ఆరు వారాల సర్టిఫికెట్ కోర్సు చేసి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను విద్యార్హత / క్రీడా ధృవీకరణ పత్రాలు / అనుభవ ధృవీకరణ పత్రం (జిరాక్స్ కాపీలు)తో పాటు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో అన్ని పని దినాలలో ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు జయశంకర్ స్టేడియంలోని డివై ఎస్ ఓ కార్యాలయంలో 23 నుంచి 26 వరకు అందించాలని తెలిపారు. టెక్నికల్ కమిటీ కోచ్‌ల కోసం ఎంపిక ట్రయల్స్ 27న 11:30 గంటల నుండి ఉంటుందని మరిన్ని వివరాలకు 7780577861ను సంప్రదించాలని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 23 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

ఆరోగ్యశ్రీ పొందేందుకు కేవైసీ చేయాలి

నవతెలంగాణ-కోహెడ



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డు పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరు కేవైసీని కామన్ సర్వీస్ సెంటర్‌లలో పూర్తి చేసుకోవాలని శనిగరం గ్రామ సర్పంచ్ కర్ర జయశ్రీ రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని శనిగరం గ్రామ పంచాయితి కార్యాలయంలో గ్రామసులకు కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకుడు రమేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు కేవైసీని పూర్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ వైద్య సేవల ఖర్చులను రూ.2 లక్షల నుంచి 5 లక్షల వరకు ప్రభుత్వం పెంచిందని దీనిని పొందేందుకు కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి కామాల చంద్రం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎన్నికైన బేగంపేట విద్యార్థి

నవతెలంగాణ-సిద్దిపేట



మిల్లెట్స్ సూపర్ ఫుడ్, డైట్ ఫ్యాడ్ అనే అంశం మీద నిర్వహించిన సెమినార్‌లో రాయపోల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బేగంపేటకు చెందిన విద్యార్థి బి. మనోజ్ కుమార్ రాష్ట్రస్థాయికి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని, గైడ్ టీచర్ చిన్న బ్రహ్మయ్య (భౌతిక శాస్త్రం)ను సిద్దిపేటలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ యొక్క ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి తృణ ధాన్యాలను ప్రతి ఒక్కరూ ఆహారంగా తీసుకోవాలని సూచించారు. తృణధాన్యాలలో ప్రోటీన్స్, పీచు పదార్థాలు, సూక్ష్మ పోషకాలు విరివిగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రామస్వామి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అధికారుల బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదు

- సిఐటి అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి



నవ తెలంగాణ-దౌల్తాబాద్

పనికి తగ్గ వేతనాన్ని అందించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్మికులు సమ్మె12 రోజులకు చేరిన ప్రభుత్వం ఉలుకు పలుకు లేకపోవడం బాధాకరమని సీఐటీయూ అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి మండిపడ్డారు. ఉదయం లేచి నుంచి రాత్రి పడుకునే వరకు రకరకాల సేవలను రాష్ట్ర ప్రభుత్వం చేయించుకోవడం బాధాకరమన్నారు. పనికి తగిన వేతనాన్ని అందించాలని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వం ప్రస్తుతం మాకు చెల్లిస్తున్న రూ.13,500లతో కుటుంబాలను పోషించడం కష్టంగా ఉందని తెలిపారు. అదే మాదిరిగా మండలంలో సూపర్వైజర్ తమ కార్యకర్తలను సమ్మె తర్వాత మీ సంగతి చెప్తామనడం ఎంతవరకు సమంజసమన్నారు మేము ప్రభుత్వపరమైన సేవలను చేస్తూ సూపర్వైజర్స్ చేయవలసిన పని కూడా మేమే చేస్తున్నామన్నారు. అదే మాదిరిగా సూపర్వైజర్ ఇండ్లలో శుభకార్యాలు జరిగినప్పుడు తమ కార్యకర్తలు వెల్పార్లు కొంతమంది ఎల్లిపాయ, మిరపకాయల తొడిమెలు తీసినందుకు తమపై చర్య తీసుకుంటారా అని ఆమె మండిపడ్డారు. అంగన్వాడి టీచర్లకు వెల్పర్లకు సీఐటీయూ అండగా ఉన్నదన్న విషయాన్ని అధికారులు మర్చిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్ర, మంజుల, పర్వీన్ సుల్తానా, గొడుగుపల్లి రేఖ, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో స్పృహ కోల్పోయిన అంగన్వాడీ ఆయా

- దుబ్బాక ఏరియా ఆసుపత్రికి తరలింపు
- ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులతో చెలగాటం ఆడోద్దని హెచ్చరిక



నవతెలంగాణ-దుబ్బాక రూరల్



ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల ప్రాణాలతో చెలగాటం ఆడోద్దని సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి జీ. పద్మ మండిపడ్డారు. తాజాగా దుబ్బాక నియోజక పరిధిలోని 5 మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె బాట పట్టిన సంగతి అందరికీ తెలిసిందే. శుక్రవారం ప్రభుత్వం మొండి వైఖరిని తట్టుకోలేక రుద్రారం గ్రామానికి చెందిన అంగన్వాడి ఆయా లక్ష్మీ నర్సవ్వ (45) సమ్మె చేస్తుండగా ఉన్నట్టుండి స్పృహ కోల్పోయింది. దీంతో వారు 108కి సమాచారం అందించగా చికిత్స నిమిత్తం లక్ష్మీ నర్సవ్వను దుబ్బాక వంద పడకల ఆసుపత్రికి తరలించారు. వైద్యులు సెలూన్ ఎక్కించి ఆరోగ్యం నిలకడగా ఉంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరో వైపు ఈ ఘటనతో అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడుతూ అంగన్వాడీల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడోద్దని హెచ్చరిస్తున్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై కొండపాకలో శుక్రవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. గ్రామాల్లో చేసిన పనుల్లో ప్రతి అంశాన్ని పరిశీలించారు. అడిషనల్ డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య, విజిలెన్స్ అధికారి ప్రభాకర్, ఏపీడి సతీష్, ఎంపీడీవో రాంరెడ్డి, ఎస్ఆర్‌పి బద్రు నాయక్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఈ జి ఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన బక్కి వెంకటయ్య

నవతెలంగాణ-మిరుదొడ్డి



రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ అందించినందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు శుక్రవారం ఉదయం ఆయన స్వగృహంలో కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు ఎస్సీ ఎస్టీ చైర్మన్ గా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం పని చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి ,టీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండం రాజ మహేందర్ రెడ్డి, మామిడి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారం తప్పనిసరి

నవతెలంగాణ-రాయపోల్



గర్భిణీ, బాలింత మహిళలు అందరూ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవడం వల్లనే తల్లీ బిడ్డ ఇద్దరు సురక్షితంగా ఉంటారని సర్పంచ్ వంజరి సరోజన హనుమంతు, సూపర్‌వైజర్ షబానా అన్నారు. శుక్రవారం రాయపోల్ రామరం గ్రామలలో అంగన్వాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ, బాలింత మహిళలు అందరూ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని పుట్టబోయే బిడ్డకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా జన్మించాలంటే తల్లి తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అలాగే గర్భిణీలు ఎల్లప్పుడూ వైద్యుల సూచనల మేరకు ఆరోగ్య ఆహార నియమాలను పాటించాలని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు రోజు పౌష్టికాహారం తీసుకోవాలని, పౌష్టికాహారం వలన కలిగే ఉపయోగాలపై గర్భిణీ, బాలింత స్త్రీలందరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా గర్భిణీ మహిళలు ఈ సమయంలో ఎలాంటి మానసిక ఒత్తిడులకు గురి కావద్దని, ఆరోగ్యానికి హాని కలిగించే ఏ పని చేయకూడదని, ఎల్లప్పుడూ ఆనందంగా ఉన్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తారని తెలియజేశారు. ప్రతి మహిళకు జీవితంలో అమ్మ అని పిలిపించుకోవాలని ఎంతో కుతూహలంగా ఉంటుందని అమ్మతనం అనేది ఎంతో అద్భుతమైనదన్నారు. కాబట్టి గర్భిణీలు అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటూ పండంటి బిడ్డకు జన్మనివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సరస్వతి, పున్నమ్మ పంచాయితీ కార్యదర్శి మాధవి, ఆయా రేణుక, గర్భిణీ బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-తొగుట



విద్యార్థులపై ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ బి.లింగం అన్నారు. శుక్రవారం మండలంలోని తెలంగాణ రాష్ట్ర వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠ శాలలో విద్యార్థినిలకు యాంటీ హ్యూమన్ ట్రాఫి కింగ్ ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, నిర్మూలన,మానవ అక్రమ రవాణా నిర్మూలన, గుడ్,బ్యాడ్ టచ్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్‌ఐ లింగం మాట్లాడుతూ అందరు కలిసిమెలిసి ఉండాలని సీనియర్స్,జూనియర్స్ అనే తేడా లేకుండా ఒకరి కొకరు చదువులో సహాయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126673443 కాల్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీ టీమ్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని, ఈ వయసులో ప్రేమ,పెళ్లి అంటూ చెప్పే వారి మాటలు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మీనాక్షి,తొగుట ఏఎస్‌ఐ రాంరెడ్డి,గజ్వేల్ షీ టీమ్ బృందం శ్రీరాములు ఏఎస్‌ఐ,కానిస్టేబుళ్లు రామచంద్రారెడ్డి,మహేష్, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల,లావణ్య,అధ్యాప కులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా కేసీఆర్ నగర్‌లోని మండల ప్రజా పరిషత్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేశారు. ఈ సందర్భంగా గంప శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇటువంటి సేవలలో ముందుంటుందని, ఎన్నో రకాల సేవలు వాసవి క్లబ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్ర ప్రసాద్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, వాసవి యూత్ అధ్యక్షుడు అర్వపల్లి హరికిరణ్, పిఆర్‌ఓ అయిత శంకర్ పాల్గొన్నారు.

13వ వార్డులో పోషక వారోత్సవాలు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 13వ వార్డులో పోషకాహార వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షహనాజ్ సమీర్‌తోపాటు సూపర్వైజర్ శ్రీలక్ష్మి, అంగన్వాడి టీచర్ జరీనా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ సమీర్‌తో పాటు వార్డ్ మహిళలు ఉన్నారు. ఈ కార్యక్రమలో కౌన్సిలర్ మాట్లాడుతూ పోషకాహార వారోత్సావాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వారికి వివరించి చెప్పారు. అలాగే గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ అందిస్తున్న ఎన్నో సంక్షేమ పథకాల గురించి వివరించి గర్భిణులకు ఇస్తున్న న్యూట్రిషన్ కిట్ అలాగే కేసీఆర్ కిట్ అలాగే వారికి రానుపోను రవాణా సౌకర్యాలు ఖర్చులకు డబ్బులు ఇలా ఎన్నో రకాలుగా సీఎం కేసీఆర్ మహిళలకు అండగా నిలుస్తున్నారన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి యువత

- పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సి ఎం ఆర్ ఎఫ్
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన యువత బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారు. హుస్నాబాద్ మండలం బంజేరుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నుంచి 15 మంది యువకులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు యువకులు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దినదినాభివృద్ధి చెందిందని, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని యువకులు పేర్కొన్నారు. అనంతరం హుస్నాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 7 మంది లబ్దిదారులకు రూ.2.28 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మందికి ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంగ వెంకటరామిరెడ్డి, ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మార్కెట్ చైర్మన్ రజినిల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు

ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-దౌల్తాబాద్



మండల పరిధిలోని పోసాన్ పల్లి గ్రామానికి చెందిన సుమారు 30 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవ నేని రఘునందన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం చేరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కిషన్, నర్సింలు, నరసింహారెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

నవతెలంగాణ-తొగుట



రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల వేతనాలు పెంచ కుండా పనిభారం పెంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అంగన్వాడీ ఉద్యోగుల చేస్తున్న సమ్మె 12వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఒంటి కాలుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం రోజురోజుకు పని భారాన్ని పెంచుతుంది. కానీ వేతనాలు పెంచడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమపై అధికారుల వేధింపులు భరించలేక పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ, పద్మ, విజయలక్ష్మి, వనజ, సంతోష, కనకవ్వ, కనక లక్ష్మిబాల్ లక్ష్మి, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని కూరెళ్ళ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రేణుకా ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ లక్ష రూపాయల విలువ గల సిమెంట్ బస్తాలను అందజేసినట్లు సర్పంచ్ గాజుల రమేష్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ మావురాల ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి సానుకూలంగా స్పందించి ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. అనంతరం గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, కూరెళ్ళ మాజీ సర్పంచ్ తాళ్ళపెల్లి ఎల్లయ్యగౌడ్, బత్తిని వెంకన్న, బుర్ర వెంకటస్వామి, ముంజ కనుకయ్య, కత్తి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి నగర్ వినాయక మండపం వద్ద ఘనంగా కుంకుమార్చన

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ 13వ వార్డులోని వాసవి నగర్‌లో సహాయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శుక్రవారం గణపతికి విశేష పూజలు, కుంకుమార్చన మహిళల ఆధ్వర్యంలో నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్యామ్ పంతులు మాట్లాడుతూ వాసవి నగర్‌లో రెండు దశాబ్దాలుగా వినాయక విగ్రహం ఏర్పాటు చేసి వాసవి నగర్ కాలనీవాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం వినాయక మండపం అతిపెద్దగా ఏర్పాటు చేసి అతి పెద్ద వినాయక విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని 13వ వార్డు ఒక ప్రత్యేకత సంతరించుకుందని హిందూ ముస్లిం భాయి భాయి అనడానికి నిదర్శనం వాసవి నగర్ అని స్థానిక కౌన్సిలర్ శహనాజ్ సమీర్, సహాయ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారని కుంకుమార్చనలో పాల్గొన్న అందరికీ దేవీ దేవతల అనుగ్రహం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శహనాజ్ సమీర్,సహాయ యూత్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని 10వ వార్డులో ఎస్సీ ఎస్టీ, నిధుల ద్వారా నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత, కౌన్సిలర్లు గోవిందు రవి, కొంకటి నళిని దేవి, బొజ్జ సతీష్, మేదర బోయిన వేణు, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న,కమిషనర్ ఎం రాజ్ కుమార్, సాయి ప్రణీత్, దయ్యాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సరైనపోషణతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్



ప్రభుత్వం అందిస్తున్న పోషకాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని సర్పంచ్ కవిత అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రావురుకుల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాలతో వంటలు చేసి అందులో ఉండే పోషకాలు గర్భిణీ, బాలింతలకు ,తల్లులకు , మంచి ఆహారం అందుతుందని అన్నారు వీటితోపాటు ప్రతిరోజు ఆకుకూరలు, పండ్లు, పాలు బెల్లం నువ్వులు రాగులు సజ్జలు కొర్రలు సాములు అరికలు జొన్నలు మన ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రమాదేవి, సూపర్వైజర్ వసంత, అంగన్వాడీ టీచర్స్ రాజశ్రీ, భాగ్య, ఆశా వర్కర్ పద్మ, శోభ, బాలింతలు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న పది పైసల నాణాలతో గణపతి చిత్రం

నవతెలంగాణ-గజ్వేల్



వినాయక చవితి నవరాత్రుల్లో భక్తులు భగవంతుణ్ణి అనేక రకాలుగా 9 రోజుల పాటు భక్తితో వేడుకుంటారు. అదే విధంగా భక్తితో భగవంతుని చిత్రాలు అనేక విధాలుగా చిత్రించి భక్తిని చాటుకుంటున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. వినూతనంగా నేడు చిన్న పది పైసలను ఉపయోగించి గణపతి చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి శుక్రవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి అనంతరం పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు కూడా దైవరాధన చేయాలన్నారు. లోకకళ్యాణార్థం ప్రతి ఒక్కరు రామకోటి లిఖించాలని కోరారు.

మనం ఆరోగ్యంగా ఉండాలంటే శుభ్రత తప్పనిసరి

నవతెలంగాణ-దౌల్తాబాద్



స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ)లో భాగంగా స్వచ్ఛతా హి సేవ - 2023 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డ్రై డే, ఫ్రైడే నిర్వహించారు. ఇండ్లలో ఉన్న డ్రం, గోళాల్లోఉన్న మురికి నీరును తొలగించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన చుట్టూ ఉన్న వాతావరణం కూడా ఆరోగ్యంగా ఉన్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు చెప్పిన ఆరోగ్య సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాసంగారి నర్సవ్వ, నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి హంస కేతన్, ఆశా వర్కర్ రజిత, నరసయ్య, ఎల్లం, నర్సింలు, నరేందర్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ చైర్మెన్ నియామకం పట్ల సంబరాలు

నవతెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా సీఎం కేసీఆర్ బక్కి వెంకటయ్యను నియమించిన సందర్భంగా భూంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహం వద్ద గ్రామ పంచాయతీ మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రి భాయ్ పూలే విగ్రహాలు బస్టాండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహల వద్ద బాణసంచా కాల్చి బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూంపల్లి గ్రామానికి చెందిన బక్కి వెంకటయ్య ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల సహకారంతో నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బక్కి వెంకటయ్య అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రైతు మృతి

నవతెలంగాణ-దౌల్తాబాద్

నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఉప్పరపల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన కలాలి లక్ష్మీనారాయణ గౌడ్ (35) గత కొంతకాలంగా కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ మృత్యువుతో పోరాడి మృతి చెందాడు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

చీడపీడలపై రైతులకు అవగాహన



నవతెలంగాణ- కొల్చారం

వరిలో వచ్చే చీడపీడల నివారణపై తగు చర్యలు తీసుకునే విధంగా భారతీ య వరి పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు శుక్రవారం ఏవో స్వేతకుమారి ఆద్వర్యంలో కోనాపూర్ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పి.ఎ పద్మ తోపాటు వరి పరిశోధన విభాగం శాస్త్రవేత్త శ్రీదేవిలు పంటలలోని కాండం తొలుచు పురుగును గమనించడం జరిగిందన్నారు. వాటి నివారణ కోసం రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అంబిక, సర్పంచ్ రమేష్, రైతులు ఉన్నారు.

తాత్కాలికంగా ఉన్నత పాఠశాలకు తరలింపు



నవతెలంగాణ-నార్సింగి

సమస్యల నడుమ సతమత మవుతున్న మండల ప్రజా పరిషత్ పాఠశాలను ఎట్టకేలకు జిల్లా ఉన్నత పాఠశాలకు తరలించాలని అధికారులు నిర్ణయించారు. శుక్రవారం ఏఈ పవన్, గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా లతో పాటు ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో నడుస్తున్న మండల ప్రజా పరిషత్ పాఠశాలను ఎంఈఓ బుచ్యా నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో ఉర్దూ మీడియం పాఠశాలకు తరలించడం జరిగిందని, ఇక్కడ వారికి అనేక సమస్యలు ఎదురౌతున్నాయని పత్రికలలో కథనాలు వచ్చాయని అన్నారు. సర్పంచ్ సమక్షం లో మండల ఎంపిపి సబిత రవీందర్, నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దిన్ తో సమస్యల విషయం లో చర్చించి జిల్లా ఉన్నత పాఠశాల లో ఇక్కడి విద్యార్థులకు మూడు గదులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పిల్లలు అలవాటు కావడానికి వారం పాటు కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేస్తానని ఎస్ఐ హామీ ఇచ్చారన్నారు. నూతన భవన నిర్మాణ విషయం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్ళి వారం రోజుల్లో నిర్మాణ పనులు మొదలుపెడతామన్నారు.

ఎస్‌జిఎఫ్ అండర్ 19 విభాగంలో పోటీలు

నవతెలంగాణ-సిద్దిపేట : ఎస్ జి ఎఫ్ అండర్ 19 విభాగంలో బాల బాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు శనివారం ప్రారంభం అవుతాయని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సమ్మయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలతో పాటు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ క్రీడలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. క్రీడాకారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. అతిధులుగా జిల్లా ఇంటర్ విద్యాధికారి సూర్య ప్రకాష్, స్థానిక కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డిలు హాజరుకానున్నారని, ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొనాలని కోరారు.

ప్రమాదవశాత్తు యువకుడు మృతి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సెల్ టవర్ మరమ్మత్తు చేస్తుండగా ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, దుబ్బాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేగుంట మండలం ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కమ్మరి రంజిత్ (32) వృత్తి రీత్యా సెల్ టవర్ టెక్నీషియన్ గా పనులు చేస్తున్నాడు.కాగా విధి నిర్వహణలో భాగంగా దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలోని గురుకుల సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల , జూనియర్ కళాశాలలో సెల్ టవర్ ఎక్కి రిపేర్ పనులు చేస్తుండగా ప్రమాదవశత్తూ కింద పడి మృతి చెందాడు.సంఘటన స్థలానికి దుబ్బాక పోలీస్ లు చేరుకొని పంచనామా చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం దుబ్బాక వంద పడకల ఆసుపత్రికి తరలించినట్లు దుబ్బాక ఎస్ఐ వి. గంగరాజు తెలిపారు.

దౌర్జన్యంగా నా భూమిని కబ్జా చేస్తున్నరు

అమ్మని భూమిని అమ్మినట్టు చిత్రీకరణ
అక్రమణలకు పాల్పడుతున్న యెనగండ్ల రేషన్ డీలర్ బాల్ రాజ్
బాధిత రైతు కొల్చారం నర్సింహులు ఆవేదన

నవతెలంగాణ- కొల్చారం

యెనగండ్ల గ్రామానికి చెందిన కొల్చారం నర్సింహులు వ్యవసాయ భూమిని ఇదే గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బాల్ రాజ్ అనే వ్యక్తి అక్రమంగా తమను భయభ్రాంతులకు గురి చేస్తూ భూమిని అక్రమించేందుకు దౌర్జాన్యానికి పాల్పడుతున్నాడని బాధిత రైతు నర్సింహులు ఆవేదన వ్యక్తంచేశాడు. శుక్రవారం ఆయన తమ కుటుంబ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎన్నోఏళ్లుగా వారసత్వం నుంచి వచ్చిన భూమి తమకు దుంపలకుంటలోని ప్రధాన రహదారిని ఆనుకుని 330 సర్వే నెంబర్‌లో రెవెన్యూ రికార్డు ప్రకారం 5 ఎకరాల అసైన్డ్ భూమి ఉందన్నారు. వాస్తవాలు తెసుకోకుండా తమకు ఎకరంన్నర భూమే ఉంటుందని తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. తప్పుడు ఆరోపణలు చేసిన రేషన్ డీలర్ బాల్ రాజ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన లాగా దుంపలకుంటలో భూ కబ్జాలకు పాల్పడలేదని, అసైన్డ్ భూములు కొనుగోలు చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టలేదన్నారు. రేషన్ డీలర్ ముసుగులో అన్నీ అక్రమాలే చేశారని, లేని భూమిని ఉన్నట్లు తప్పుడు భూ



రికార్డులు సృష్టించి డిసిసిబి బ్యాంకులో రుణాలు సైతం పొందారని ఆరోపించారు. వీటన్నిటిపై త్వరలోనే సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసి అవినీతి బాగోతాలను బయటికి తీస్తానని హెచ్చరించారు. ఒకప్పుడు సామాన్య జీవితం గడిపిన ఆయన ఆకస్మత్తుగా కోట్ల విలువైన ఆస్తులు సంపాదించడం వెనుక మతులబు ఏంటన్నారు. బెదిరిస్తే ఎవరు భయపడరని, ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు, బెదిరింపులు మానుకోవాలని హెచ్చరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





నవ తెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి సహా నిధి పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎంపిటిసి బూరుగుపల్లి రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపాలిటీలోని తన మిత్రుడు అయిన సంఘపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఆఫీస్‌కు రూ.24 వేల చెక్కును ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ద్వారా అందజేశామన్నారు. జాలిగామ ఎంపీటీసీ పరిధి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమానికి జాలిగామ నర్సింలు, నిమ్మ రమేష్ హాజరు కావడం జరిగింది.

నవ తెలంగాణ-దౌల్తాబాద్

దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌కు చెందిన కౌకూరి సిద్ధమ్మకు, సూరంపల్లి, తిరుమలాపూర్ గ్రామాలకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, సూరంపల్లి ఉపసర్పంచ్ బొల్లం స్వామిలు మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న సభ్యులైన పుల్లన్నగారి భూపాల్ రెడ్డి, ఒగ్గు లావణ్యకు రూ.18 వేలు, కటికె రాములు అలియాస్ రాంజీకి రూ.27 వేలు, తలారి రాజు, చామంతి మహేష్ అందజేయడం జరిగిందన్నారు. అదే మాదిరిగా గ్రామంలో ఎవరికైనా హాస్పిటల్ లో వైద్యం చేయించు వారికి బిల్స్ ఉన్నట్లయితే ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కుమ్మరి నరసింహులు శక్తి కేంద్రం ఇంచార్జ్ భానుప్రసాద్, బిజెపి గ్రామ అధ్యక్షులు శివంది శ్రీనివాస్, గడ్డం స్వామి, కూర్మ మధు, సంజీవరెడ్డి, కమ్మరి గణేష్,చింటూ,శివంది కనుకరాజు,చాతల ప్రవీణ్ , కూర్మ



శ్రీకాంత్, గడ్డం వెంకటి, జంగేళ్ల రాజయ్య, నాగరాజు, జడల రాజు, ప్రతాప్ రెడ్డి, కురుమ మహేష్,బూత్ అధ్యక్షులు కేంబసరి మల్లేశం ,ముత్యాల శ్రీనివాస్ ,దౌల్తాబాద్ మండలసోషల్ మీడియా కన్వీనర్ బండి రాజు, తోడంగి స్వామి, తోడంగి రాజు, తైల మల్లేశం,కడారి శంకర్,బొమ్మ కనకయ్య,తైల యాదయ్య చామంతి నవీన్, ఒగ్గు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

పేదలకు అండగా సీఎం రిలీఫ్ పండ్‌తో ఆర్థిక సహకారం అందుతుందని బీజేపీ మండల ఉప అధ్యక్షులు నంట స్వామి రెడ్డి, ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన తోయేటి వెంకటమ్మకు రూ. 22500, కాన్గల్ గ్రామానికి షీలా అంజయ్యకు రూ. 9 వేలు, గొల్ల ఆగయ్యకు రూ.9 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక శాసన సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు బాధితులకు సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినాయక మండపాల ఆవరణలో అన్నదానం





నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ భరత్ నగర్‌లో సిరి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు కుంకుమార్చన నిర్వహించారు.అనంతరం స్థానిక కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరి యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం అద్భుతంగా ఉందని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ప్రతిరోజు విశేష కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తిని చాటుకుంటున్న కాలనీవాసులు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఈ డీ, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంపత్, లయన్ నాగేందర్, జగ్గయ్య గారి శేఖర్, నంగునూరి విజయ్, శ్రవణ్, నాగరాజు,వెంకటేష్, రాము,మహేష్, ఆర్యవైశ్య నాయకులు బీఆర్ఎస్ నాయకులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : వినాయక నవరాత్రులను పురస్కరించుకొని నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం గల్లీ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించా రు. ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు



తెలిపారు. ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో పాడిపంటలు సుభిక్షంగా పండాలని మండల గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని ఆ గణనాథున్ని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గల్లీ గణేష్ మండలి సభ్యులు తిరుపతి గౌడ్, పరశురాములు గౌడ్, దాత్రిక చంద్రశేఖర్, నిహార్, శ్రీకాంత్ గౌడ్, మహేష్ గౌడ్, గల్లీ వాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొల్పిన మండపాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నంగునూరులో ఛత్రపతి యూత్, దేవి మండపాల వద్ద ప్రత్యేక పూజల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంగన్వాడీలో అన్నప్రాసన



నవతెలంగాణ-అక్కన్నపేట

రామవరం గ్రామ అంగన్వాడీ సెక్టర్లో సిడిపీఓ జయ ఆధ్వర్యంలో ఏడు అంగన్వాడీ సెంటర్లకు సంబంధించిన గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు, పోషణ అభియాన్, అన్నప్రసన్న, అక్షరాభ్యాస కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అంగన్వాడీ సెంటర్లను గుర్తించి టీచర్లకు, అంగన్వాడీ ఆయాలకు జీతాలు పెంచారన్నారు. ఆరోగ్య లక్ష్మి, న్యూట్రిషన్ కిట్లు, కేసీఆర్ కిట్లులాంటి పథకాలు ఎన్నో తీసుకోచ్చారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ఎంతో మెరుగైన వైద్యం అందిస్తుందన్నారు. అంగన్వాడీ సెంటర్లు పౌష్టిక ఆహారం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తల్లి పిల్లలు అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజరు సుజాత, అంగన్వాడీ టీచర్స్ అనిత, రేవతి, వస్మతి, రమ, టీచర్లు, ఎ.ఎన్.యం జ్యోతి, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

ఎంపిటీసిల ఫోరం మండలాద్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్



నవతెలంగాణ-మర్కుక్

సబ్బండ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మండలాద్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన గుండ్లపల్లి సత్యనారాయణకు సిఎం సహాయ నిధి రూ. 22,500 చెక్కును గ్రామ సర్పంచ్ మాధరి గాయిత్రి బాలనర్సయ్య, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబుయాదవ్ తో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నేతృత్వంలో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాద్యక్షులు బి.మహేష్ యాదవ్,, ఉప సర్పచ్ పత్తి అంజనేయులు వార్డు సభ్యులు సంగం నర్సింలు నాయకులు ,వెంకటేష్, లతీఫ్, తదితరులున్నారు.